

సోమవారం 24, ఫిబ్రవరి 2025

https://www.telugudesam.org





# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయతల కలబోత - ఎర్రన్నాయుడికి సీఎం చంద్రబాబు నివాళి

ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరువని నేత ఎర్రన్న: మంత్రి లోకేష్

2

# కింగ్ కోహ్లి విరాట్ రూపం!


## పాక్‌పై భారత్ అద్భుత విజయం

## ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌కు చేరినట్లే



కింగ్ కోహ్లి అద్భుత ప్రదర్శనతో దాయాది పాకిస్థాన్‌పై టీమిండియా ఘన విజయం సాధించింది. ఐసీసీ మేజర్ ఈవెంట్లలో పాకిస్థాన్‌పై తన ఆధిపత్యాన్ని భారత్ మరోసారి ఘనంగా చాటుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్-ఏలో ఆదివారం దుబాయ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత్ చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది. బ్యాటింగ్ కింగ్ విరాట్ కోహ్లీ (100 నాటౌట్) అద్భుత సెంచరీ సాధించిన వేళ... టీమిండియా 6 వికెట్ల తేడాతో పాక్ ను చిత్తు చేసింది. చాలా రోజుల తర్వాత కింగ్ కోహ్లీ మళ్లీ ముందుండి ఛేజింగ్‌ను విజయవంతంగా పూర్తి చేశాడు. ఈ విజయంతో భారత్ సెమీస్ బెర్తును దాదాపు ఖాయం చేసుకుంది. వరుసగా న్యూజిలాండ్, భారత్ చేతుల్లో ఓడి, నెట్ రన్‌రేట్‌లో బాగా వెనుకబడిన పాకిస్థాన్ సెమీస్ ఆశలు దాదాపు గల్లంతయినట్లే.

### సీఎం చంద్రబాబు అభినందనలు



అమరావతి (చైతన్యరథం): ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై విజయం సాధించిన భారత జట్టుకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. అద్భుతమైన శతకంతో విరాట్ కొహ్లీ జట్టుకు విజయాన్ని అందించడం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్ మ్యాచ్‌ల్లోనూ టీమిండియా ఇదే తరహా విజయాలు సాధించాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

### అద్భుత విజయం: మంత్రి లోకేష్



చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై భారత్ అద్భుత విజయం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. అభిమానుల హర్షధ్వానాలతో హోరెత్తుతున్న దుబాయ్ స్టేడియంలో కుమారుడు దేవాన్ష్‌తో కలిసి టీమిండియా విజయాన్ని ప్రత్యక్షంగా వీక్షించటం మరపురాని అనుభవం అన్నారు. మ్యాచ్‌పై సంపూర్ణ ఆధిపత్యం, అద్భుతమైన టీమ్‌వర్క్‌తో భారత్ గెలుపొందిందన్నారు. విరాట్ కోహ్లి మళ్లీ టాప్ ఫామ్‌లోకి రావటం శుభపరిణామం అన్నారు. టీమిండియా ఆటగాళ్ల ప్రతిభ గర్వకారణమని ఎక్స్‌లో లోకేష్ పేర్కొన్నారు.

# నేటి నుంచి అసెంబ్లీ

## గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం



- ఏర్పాట్లపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష
- భద్రతపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశం
- తొలిరోజు ఉదయం 9.30కే సభ్యులందరూ హాజరుకావాలి
- ఎమ్మెల్యేల పీఏలకు పాస్‌లు లేవు
- 28న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థికమంత్రి పయ్యావుల

- వివరాలు 3లో...



టీడీపీ నేతలు నరసింహ యాదవ్, బీదా రవిచంద్రయాదవ్ కుమారుల వివాహ వేడుకలకు హాజరైన సీఎం చంద్రబాబు

2





## ఐసీసీ ఛైర్మన్ జై షాతో దుబాయ్‌లో మంత్రి లోకేష్ భేటీ

### - ఏపీలో క్రికెట్ అభివృద్ధిపై చర్చ

అమరావతి (చైతన్యరథం): ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య క్రికెట్ మ్యాచ్ చూసేందుకు రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్ వెళ్లారు. దాయాదుల సమరంతో భారత్‌కు మద్దతు తెలిపేందుకు దుబాయ్ వెళ్లిన మంత్రి లోకేష్.. అక్కడ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛైర్మన్ జై షాతో సమావేశమయ్యారు. ఏపీలో క్రికెట్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చర్చించారు. ఈ మేరకు ఎక్స్‌లో మంత్రి లోకేష్ పోస్ట్ చేశారు.



## ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా మారని వైసీపీ తీరు

- అనవసర విషయాలపై రాద్ధాంతం
- రాష్ట్రంలో శాంతి,భద్రతల సమస్యకు కుట్ర
- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు

4

## గత్యంతరం లేక..!

### అసెంబ్లీకి వస్తున్న జగన్

- అనర్హత వేటు భయంతోనే
- ఉప ఎన్నికలు వస్తే పులివెందుల కూడా కష్టమని తెలిసే

3

## ఎమ్మెల్సీ ఎన్నికల విజయం చారిత్రక అవసరం


4



- కూటమి నేతల సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు
- అనర్హత వేటు పడుతుందనే భయంతోనే అసెంబ్లీకి జగన్

# యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్

## కుమారుడి వివాహ వేడుకలకు సీఎం చంద్రబాబు



- వధూవరులకు ఆశీస్సులు
- రేణిగుంట విమానాశ్రయంలో ఘనస్వాగతం, సాదర వీడ్కోలు

తిరుపతి (చైతన్యరథం): రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ కుమారుడి వివాహ వేడుకలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. తూకివాకం సమీపంలోని ఆర్వీఆర్ కళ్యాణం మండపంలో ఆదివారం జరిగిన ఈ వివాహ వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నరసింహయాదవ్ దంపతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వెళ్లి నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లూ వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అనంతరం తిరుపతి ప్రెస్ క్లబ్ డైరీ -2025ని ఆవిష్కరించారు.

అంతకు ముందు ఉదయం 11.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. విమానాశ్రయం వెలుపల ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రజలకు, అభిమానులకు అభివాదం చేసి అర్జీలు స్వీకరించారు. వివాహ వేడుక అనంతరం నెల్లూరు వెళ్లేందుకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ముఖ్యమంత్రికి అధికారులు, ప్రజాప్రతినిధులు సాదరంగా వీడ్కోలు పలికారు.

స్వాగత, వీడ్కోలు కార్యక్రమాల్లో డీఐజీ షిమోషి బాజ్‌పాయ్, తిరుపతి జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, తిరుపతి మునిసిపల్ కమిషనర్ మౌర్య, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, టీటీడీ అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, పలమనేరు, చంద్రగిరి, సత్యవేడు, నగరి, గంగాధర నెల్లూరు ఎమ్మెల్యేలు అమర్నాథ్ రెడ్డి, పులివర్తి వెంకట ముని ప్రసాద్(నాని), కోనేటి ఆదిమూలం, భాను ప్రకాష్, డా. వి.యం థామస్, టీటీడీ బోర్డు సభ్యుడు శాంతారాం, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## టీడీపీ నేత బీదా రవిచంద్రయాదవ్ కుమారుడి వివాహానికి సీఎం చంద్రబాబు

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా టీడీపీ నేత బీదా రవిచంద్రయాదవ్ కుమారుడి వివాహ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. నెల్లూరులోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం జరిగిన వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు.. వధూవరులు గోకుల్ రిశ్వంత్, దివిజను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. నెల్లూరు పర్యటన సందర్భంగా సీఎం చంద్రబాబుకు మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.



# నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయతల కలబోత

**- ఎర్రన్నాయుడికి సీఎం చంద్రబాబు నివాళి**

*అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ నేత, కేంద్ర మాజీమంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనంగా నివాళు లర్పించారు. ప్రజా సేవలో తిరుగులేని నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడు అని కొనియ డారు. మూడు దశాబ్దాలకు మించిన రాజకీయ జీవితంలో మచ్చ లేని చరిత్రను సొంతం చేసుకున్నారని గుర్తుచేశారు. తన ఆత్మీయ నేస్తం ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా వేదికగా ఎర్రన్నాయుడితో ఉన్న ఫొటోను చంద్రబాబు షేర్ చేశారు.*




# ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరువని నేత

**- ఎర్రన్నాయుడికి మంత్రి లోకేష్ నివాళి**

*అమరావతి (చైతన్యరథం): ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలు మరచిపోని ప్రజా నాయకుడు కింజరాపు ఎర్రన్నాయుడు అని రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ కొనియాడారు. ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆదివారం మంత్రి లోకేష్ నివాళులు అర్పించారు. ప్రజా సమస్యలపై ఎర్రన్నాయుడు స్పందించే విధానం, అనేక క్లిష్టమైన సమస్యలపై ఆయన పోరాటం నేటి తరానికి ఆదర్శనీయమన్నారు. రాష్ట్రానికి, తనని నమ్ముకున్న ప్రజలకి న్యాయం చెయ్యాలనే బలమైన సంకల్పం ఉంటే భాష అసలు సమస్యే కాదని రుజువు చేసి ఢిల్లీ రాజకీయాల్లో ఎర్రన్న చెరగని ముద్ర వేసారని మంత్రి లోకేష్ ప్రశంసించారు.*

# ఎర్రన్న ప్రస్థానం భావి తరానికి స్ఫూర్తిదాయకం

**- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆయన సేవలు చిరస్మరణీయం**
**- నిబద్ధత, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిన నేత**
**- ఎర్రన్నాయుడి ఆశయసాధనకు కృషి చేస్తాం**
**- జయంతి సందర్భంగా నేతలు, కుటుంబసభ్యుల నివాళి**

నిమ్మాడ (చైతన్యరథం): దివంగత నేత కింజరాపు ఎర్రన్నాయుడి ప్రస్థానం భావి తరాలకు స్ఫూర్తిదాయకమని నేతలు కొనియాడారు. ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ ఎర్రన్నాయుడు 68వ జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహించారు. శ్రీకాకుళం జిల్లాలోని స్వగ్రామం నిమ్మాడలో ఎర్రన్నాయుడు ఘాట్ దగ్గర ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సతీమణి విజయమ్మ, కుమారుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సోదరుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, కోటబొమ్మాళి పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఓఎస్డీ కింజరాపు ప్రభాకర్ రావు, దివంగత నేత ఎర్రన్నాయుడుకి నివాళులు అర్పించారు. ఆయనకు పుష్పాంజలి ఘటించాక కుటుంబ సభ్యులు భావోద్వేగానికి లోనయ్యారు. దేశం గర్వించదగ్గ నేతల్లో ముఖ్యంగా ఉత్తరాంధ్ర నుంచి రాణించిన నేతల్లో అగ్రగణ్యుడు అంటూ ఎర్రన్నాయుడి సేవలను స్మరించుకున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజా ప్రయోజనాల కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఆయన తమ మధ్య లేకపోయినా ప్రజలు తమనూ, తమ కుటుంబాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. ఏమిచ్చినా ఎప్పటికీ ప్రజల రుణం తీర్చుకోలేమని భావోద్వేగ భరితం అయ్యారు. ఎర్రన్న ఆశయ స్ఫూర్తిని అందుకుని పనిచేయడంలోనే నిజమైన ఆనందం ఉందన్నారు. తొలుత ఎర్రన్నాయుడి ఘాట్‌కు చేరుకున్న అభిమానులను రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు, కుటుంబ సభ్యులందరూ.. పేరు పేరునా పలకరించారు. వారంతా ఎర్రన్నాయుడుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకూ నాయకుడిగా ఎర్రన్న ఎదిగిన వైనం, క్రమశిక్షణాయుత టీడీపీ కార్యకర్తగా తొలినాళ్లలోనే గుర్తింపు పొందిన వైనం ఎన్నటికీ, ఎప్పటికీ చెరగని స్ఫూర్తికి నిదర్శనం అని కొనియాడారు.



అన్నయ్య ఆశయంలో భాగంగానే తామంతా పనిచేస్తామని ఎర్రన్న సోదరులు పునరుద్ఘాటించారు. ఈ ప్రాంత అభివృద్ధికి, ముఖ్యంగా ఉద్దానంకు తాగునీటి అందించే ప్రాజెక్టుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం అన్నారు. అన్నయ్య స్నేహానికి విలువ ఇచ్చే గొప్ప వ్యక్తి అని అన్నారు. కోటబొమ్మాళి పరిసర ప్రాంతాలలో స్థానిక సమస్యల పరిష్కారానికి ఎంతో చొరవ చూపేవారన్నారు. విలువలు, విశ్వసనీయతకు చిరునామా..ప్రజాసేవలో ఎందరికో ఆదర్శనీయులు..ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉండే నాయకుడని కొనియాడారు.



**తరలివచ్చిన అభిమాన గణం**

దివంగత నేత కింజరాపు యర్రన్నాయుడు జయంతిని పురస్కరించుకుని అభిమానులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి ఆయనకు నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధనకు అంతా కృషి చేయడమే నిజమైన నివాళి అని పలువురు పేర్కొన్నారు. దేశ రాజకీయాలలో రాణించిన మహోన్నత శిఖరం ఆయన అని కొనియాడుతూ.. వివిధ సందర్భాలలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని స్మరించారు. అనంతరం పలు చోట్ల పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. జోహార్ ఎర్రన్న అంటూ నినాదాలు చేసిన కార్యకర్తలు అభిమానులు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, శ్రీకాకుళం, పాతపట్నం ఎమ్మెల్యేలు గొండు శంకర్, మామిడి గోవిందరావు, మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ, మాజీ ఎమ్మెల్సీ విశ్వ ప్రసాద్, టెక్కలి నియోజకవర్గ ముఖ్య నాయకులు బోయన గోవింద రాజులు, వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి, బగాది శేషగిరి రావు, పినకాన అజయ్ కుమార్, మల్ల బాలకృష్ణ, పోలాకి చంద్రశేఖర్, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పాల్గొన్నారు.

# నేటి నుంచి అసెంబ్లీ

- గవర్నర్ ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఏర్పాట్లపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు సమీక్ష
- భద్రతపై ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశం
- తొలిరోజు ఉదయం 9.30కే సభ్యులందరూ హాజరుకావాలి
- ఎమ్మెల్యేల పీఏలకు పాస్‌లు లేవు
- 28న బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థికమంత్రి పయ్యావుల



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ఆదేశించారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న శాసనసభ బడ్జెట్ సమావేశ ఏర్పాట్లకు సంబంధించి ఆదివారం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం ఉంటుందని, సభ్యులందరూ ఉదయం 9.30 గంటలకు సభకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. బడ్జెట్ సమావేశాలకు ఎమ్మెల్యేలు, అధికారుల వ్యక్తిగత సహాయకులకు (పీఏ) పాసులు జారీ చేయబోవటం లేదు. అందువల్ల వారికి ప్రవేశం ఉండదు. సభ్యులు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ముఖ్యమంత్రిని కలిసే సందర్శకులు, ప్రతినిధులను శాసనసభ ప్రాంగణంలో అనుమతించరు. వారు ముఖ్యమంత్రి కార్యాలయంలోనే భేటీ కావాలని స్పీకర్ సూచించారు. శాసనసభ భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. సమావేశాల సమయంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పీకర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియా పాయింట్, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్‌ను స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్వయంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ కార్యదర్శి జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉభయసభలనుద్దేశించి గవర్నర్‌కు గార్డ్ ఆఫ్ ఆనర్ అనంతరం సీఎం చంద్రబాబు ఆయనకు స్వయంగా స్వాగతం పలకనున్నారు. సీఎంతో పాటు శాసన మండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ సైతం గవర్నర్‌కు అసెంబ్లీ వద్ద స్వాగతం పలకనున్నారు. ఆ తర్వాత అసెంబ్లీలో ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ సందేశం చదివి వినిపించనున్నారు. అనంతరం ఏపీ అసెంబ్లీ వాయిదా పడనుంది. తరువాత జరిగే బీఏసీ సమావేశంలో శాసనసభ షెడ్యూల్, అజెండా ఖరారు చేస్తారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మార్చి 28వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు.. వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి.

# గత్యంతరం లేక..!

## అసెంబ్లీకి వస్తున్న జగన్

- అనర్హత వేటు భయంతోనే
- ఉప ఎన్నికలు వస్తే పులివెందుల కూడా కష్టమని తెలిసే




అమరావతి (చైతన్యరథం): ప్రతిపక్షనేత హోదా ఇస్తేనే శాసనసభ సమావేశాలకు హాజరవుతానని ఇన్నాళ్లూ భీష్మించిన వైసీపీ అధ్యక్షుడు, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ అనర్హత భయంతో వెనుకడుగు వేశారు. సోమవారం నుంచి జరగనున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలని నిర్ణయించుకున్నారు. అనర్హత వేటు పడుతుందనే భయంతోనే జగన్ సభకు వస్తున్నారనేది వాస్తవం. వరుసగా 60 పనిదినాలు శాసనసభకు హాజరుకాకపోతే ఆ సభ్యుడి సభ్యత్వం రద్దువుతుంది. ఈ క్రమంలో అసెంబ్లీ నిబంధనల ప్రకారం వరుసగా అరవై రోజులు ఏ కారణం లేకుండా, సమాచారం ఇవ్వకుండా నిరవధికంగా సభకు గైర్హాజరు అయితే సభ్యుల సభ్యత్వం రద్దవుతుందని సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఉపసభాపతి రఘురామకృష్ణరాజు అధికారికంగానే స్పష్టం చేశారు. మరో గత్యంతరం లేని పరిస్థితుల్లో జగన్ తన ఎమ్మెల్యేలతోపాటు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఆయన కేవలం హాజరు కోసమే మొక్కుబడిగా వెళుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఎందుకంటే ఒక రోజు వెళితే మళ్లీ 60 రోజుల వరకు వెళ్లనవసరం లేదు. ఈ క్రమంలో ఒక రోజు వెళ్లి పబ్బం గడుకుని వచ్చేసేందుకు జగన్ నిర్ణయించుకున్నారని తెలుస్తోంది.

గత అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ పార్టీకి 11 సీట్లు లభించిన విషయం తెలిసిందే. దానివల్ల ప్రతిపక్ష హోదాను జగన్ కోల్పోయారు. అయినా, విపక్ష హోదా కోసం ఇన్నాళ్లుగా ఆయన వాదిస్తూనే ఉన్నారు. న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి, అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసినప్పటినుంచీ జగన్, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు సభకు వెళ్లడంలేదు. అసెంబ్లీ సమావేశాల సమయంలో తాను వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వంపై సంధించే ప్రశ్నలకు .. అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి, మంత్రులు సమాధానం చెప్పాలని ఇటీవల జగన్ పిడివాదన చేశారు. శాసనసభకు హాజరుకాకపోతే .. సభ్యత్వం రద్దయితే .. ఉప ఎన్నికలను ఎదుర్కోనాల్సి వస్తుందని భయపడ్డ జగన్ అనూహ్యంగా వెనక్కి తగ్గారు. జగన్ మొండిగా శాసనసభకు హాజరవకుండా ఉన్నప్పటికీ, ఉప ఎన్నికలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా లేని మిగిలిన 10 మంది వైసీపీ ఎమ్మెల్యేలు తమ పదవులు కాపాడుకునేందుకు శాసనసభకు వెళ్తే జగన్ పరువు పోతుంది. వారు కూడా చేజారిపోయే ప్రమాదం ఉంటుంది. జగన్‌తో పాటు ఆయనని నమ్ముకున్నందుకు మిగిలిన 10 మంది ఎమ్మెల్యేలు కూడా ఈ పద్మవ్యూహంలో చిక్కుకున్నారు. అందుకే ప్రధాన ప్రతిపక్షనేత హోదా ఇవ్వకపోయనా, సభలో తలదించుకోవాల్సి వచ్చినా, జనం నవ్వుకున్నా, కనీసం ఎమ్మెల్యే పదవిని, 10 మంది ఎమ్మెల్యేలు చేజారిపోకుండా కాపాడుకుందామనుకుంటూ గత్యంతరంలేక జగన్ శాసనసభకు వస్తున్నారనుకోవచ్చు.

అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు ఒక్క రోజయినా అసెంబ్లీకి వెళ్లడం అంటే.. పిరికితనానికి, పనికి మాలిన రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం. అయినా ఇప్పుడు తగ్గకపోతే రేపు తన పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య సున్నా అవుతుంది. చివరికి పులివెందులలో తాను కూడా నెగ్గడం దాదాపుగా అసాధ్యం అవుతుంది. అందుకే ఎవరేమనుకున్నా తనపై .. తన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడకుండా చూసుకోవటమే ముఖ్యమని జగన్ అనుకుంటున్నారు. గత ఎన్నికల్లో వైసీపీ తరపున గెలిచినవారిలో పలువురు స్వల్ప ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉపఎన్నికలు వస్తే వారెవరూ గెలవలేరు. అంతెందుకు.. జగన్ తన నియోజకవర్గాన్ని కూడా కాపాడుకోవడం కష్టం. ఉపఎన్నికలు అంటూ వస్తే తన పార్టీ జీరో అవుతుంది కాబట్టి ఆయన .. కాళ్ల బేరానికి వచ్చేస్తున్నారు.

# ఆలపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందాం

- పెనమలూరు నియోజకర్గ సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర
- పేదల బియ్యం బొక్కిన పేర్ని నానీకి వదిలేదిలేదు



పెనమలూరు (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని కూటమి నేతలకు రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సయిజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు ఇచ్చారు. కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఎన్నికల సమీక్షలో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పట్టభద్ర ఓటర్లందరినీ ఒకటికి రెండు సార్లు కలవాలని సూచించారు. పోలింగ్ ఏజెంట్ల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్ల గుర్తింపు ముమ్మరం చేయాలన్నారు. బయట ఊర్లలో ఉన్న ఓటర్ల జాబితా పరిశీలించి, వారంతా ఓటింగులో పాల్గొనేలా చేయాలి. అభివృద్ధి, సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పేద ప్రజల బియ్యాన్ని పందికొక్కులా బొక్కి తిన్నవారు పిచ్చిపిచ్చిగా వాగుతున్నారు. డబ్బులు కట్టేశా.. దొరలా తిరుగుతానంటే కుదరదని పేర్ని నాని గుర్తుంచుకోవాలి. దొంగ ఎప్పటికీ దొంగేనని పేర్ని నాని తెలుసుకుంటే మంచిది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తానన్న జగన్ రెడ్డి.. సీటు పోతుందనగానే పరిగెత్తుకొస్తున్నాడు. నిజాయితీగా పని చేసిన అధికారులకు, ఉద్యోగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. తప్పు చేసిన వారిని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలి పెట్టం. నామినేటెడ్ పదవుల విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పదవి ఇచ్చే బాధ్యత ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకుంటారని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు కొత్త భవనాలు

- ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు - మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడి



గుంటూరు (చైతన్యరథం): రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయాలకు వీలైనంత త్వరగా కొత్త భవనాలు నిర్మించి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్ శాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ సబ్‌రిజిస్ట్రార్ల అసోసియేషన్, రిజిస్ట్రేషన్, స్టాంపులు శాఖ ఉద్యోగుల సంఘం సంయుక్త సర్వసభ్య సమావేశం ఆదివారం గుంటూరులో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి అనగాని.. డైరీ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖలో ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామని, ఆ పోస్టులను సచివాలయాల సిబ్బందితో భర్తీ చేయిస్తామని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై మంచి సేవలు అందించి ప్రభుత్వానికి పేరు తీసుకురావాలని ఉద్యోగులను మంత్రి సత్య ప్రసాద్ కోరారు. ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసే విషయంలో ఒక స్పష్టమైన విధానాన్ని తీసుకువస్తానని హామీ ఇచ్చారు.

కాగా సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు రద్దు, ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసినందుకు ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.

చైతన్యరథం

# ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పినా మారని వైసీపీ తీరు

- అనవసర విషయాలపై రాద్ధాంతం
- రాష్ట్రంలో శాంతి,భద్రతల సమస్యకు కుట్ర
- ఆ పార్టీ కుయుక్తులు సాగనివ్వం
- కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 50 సంవత్సరాలు వెనక్కు వెళ్లిపోయిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆరోపించారు. జగన్ అహంకారం, లెక్కలేనితనం కారణంగానే ప్రజలు ఆ పార్టీని 11 సీట్లకు పరిమితం చేశారని.. అయినా ఆ పార్టీ ధోరణిలో ఇంకా మార్పు రావటం లేదన్నారు. ప్రజలు ఛీకొట్టినా వైసీపీ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని విమర్శించారు. ఆదివారం స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు 68వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా టీడీపీ కార్యాలయంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా టీడీపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఎర్రన్న ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఎర్రన్నాయుడు బడుగు బలహీన వర్గాల నాయకుడని కొనియాడారు. దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు ఎర్రన్న ఎంతగానో కృషి చేశారని తెలిపారు. నిరంతరం పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారని గుర్తుచేశారు.

వైసీపీని ప్రజలు మర్చిపోయారు...కాబట్టే ఏదో ఒక విషయంపై హంగామా చేస్తున్నారని రామ్మోహన్‌నాయుడు విమర్శించారు. జగన్‌కు ప్రతిపక్ష హెూదా రాలేదని, జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇవ్వలేదని అనవసర అంశాలపై రాద్ధాంతం చేస్తున్నారన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికి ఎన్నికల కోడ్ గురించి తెలియదా అని ప్రశ్నించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండగా గుంటూరు మిర్చియార్డు వద్ద హడావుడి చేసి, భద్రత కల్పించలేదంటూ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి వైసీపీ కుట్ర పన్నిందని.. ఆ పార్టీ కుట్రలను సాగనివ్వమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు.

రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో ఉపాధ్యాయులు, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేశారని ధ్వజమెత్తారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాకలపాటి రఘువర్మను గెలిపించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు.

## ఏజెంట్ల మోసం..

***మయన్మార్‌లో చిక్కుకున్న అనకాపల్లి యువకుడు***

***- స్పీకర్ అయ్యన్న చొరవతో తిరిగి స్వదేశానికి***



అమరావతి (చైతన్యరథం): ఏజెంట్ల చేతిలో మోసపోయి మయన్మార్‌లో చిక్కుకుపోయిన అనకాపల్లి జిల్లాకు చెందిన యువకుడు..స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో సురక్షితంగా స్వదేశానికి తిరిగి రానున్నాడు. అనకాపల్లి జిల్లా బూరుగుపాలెం గ్రామానికి చెందిన వబ్బలరెడ్డి మణికంఠతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన మరో ముగ్గురు యువకులు ఉపాధి నిమిత్తం మయన్మార్ (బర్మా) వెళ్లారు. వీరిని తీసుకెళ్లిన ఏజెంట్.. ముందు చెప్పిన మేరకు సరైన పని ఇవ్వకుండా, అనేక రకాల ఇబ్బందులు కలిగించాడు. తక్కువ వేతనంతో బలవంతంగా పనిచేయించేందుకు ప్రయత్నించి హింసలకు గురిచేశాడు. వీరంతా స్వదేశానికి తిరిగి రావాలని భావించినప్పటికీ అయితే, ఆ దేశంలో వర్క్ పర్మిట్ సమస్యలు తలెత్తడంతో అక్కడే చిక్కుకుపోయారు. ఈ విషయం స్పీకర్ అయ్యన్నపాత్రుడు దృష్టికి రావడంతో, ఆయన వెంటనే స్పందించి, బాధితులను రక్షించేందుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, ఎన్ఆర్ఐ వ్యవహారాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ని వ్యక్తిగతంగా సంప్రదించి, బాధిత యువకులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. స్పీకర్ సూచనల మేరకు, సంబంధిత అధికారులతో మంత్రి కొండపల్లి సమన్వయం జరిపి, బాధితుల రక్షణకు తగిన చర్యలు తీసుకున్నారు. మయన్మార్ ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపి, వీరిని తిరిగి భారతదేశానికి తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు చేయించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బాధితుల కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు.. స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వం చూపించిన చొరవతో, త్వరలోనే ఈ యువకులు స్వస్థలాలకు చేరుకోనున్నారు.

## చేసిన పాపాలకు అసెంబ్లీలో జగన్ క్షమాపణ చెప్పాలి

**- ఎంపీ కలిశెట్టి డిమాండ్**



విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి రావడాన్ని తాము స్వాగతిస్తున్నామని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. అయితే వైసీపీ హయాంలో జరిగిన అరాచకానికి, తప్పులకు జగన్ అసెంబ్లీలో క్షమాపణలు చెప్పాలని అప్పలనాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం విశాఖపట్నంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో అప్పలనాయుడు మాటాడుతూ జగన్.. ప్రజా సమస్యలపై మాట్లాడి, ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. అయితే జగన్‌కు ప్రజల సమస్యలు పట్టవని, ఎంత సేపూ అనవసర విషయాలపై రాద్ధాంతం చేస్తుంటారని విమర్శించారు. రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష హెూదా రావాలంటే కనీసం పదిశాతం.. అంటే 18 మంది ఎమ్మెల్యేలు ఉండాలని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన విధ్వంసానికి మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు గుణపాఠం చెప్పి కేవలం 11 స్థానాలు ఇచ్చి...ప్రతిపక్ష హెూదా ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై పోరాడటానికి ప్రతిపక్ష హెూదా అవసరం లేదని అప్పలనాయుడు స్పష్టం చేశారు.

గత ఐదేళ్లలో వైసీపీ చేయలేని అభివృద్ధిని...కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోపే చేసి చూపించిందన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి గుంటూరు మిర్చి యార్డ్‌కు వెళ్లి... పైగా భద్రత కల్పించలేదంటూ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని చెప్పుకొచ్చారు. తమ పార్టీ అధినేత చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టినా...తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీలు రఘువర్మకు మద్దతు ప్రకటించాయని గుర్తుచేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ సమస్యలపై రఘువర్మ అలుపెరగని పోరాటం చేశారు..ఆయన విజయానికి అందరూ కృషి చేయాలని ఎంపీ అప్పలనాయుడు కోరారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విజయం చారిత్రక అవసరం

- కూటమి నేతల సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు
- నేతలందరూ బూత్‌స్థాయి నుంచి బాధ్యత తీసుకోవాలి
- ప్రజల కోసం విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తున్నా
- అనర్హత వేటు పడుతుందనే భయంతోనే అసెంబ్లీకి జగన్



పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గ నా కుటుంబ సభ్యులైన ప్రజల ఆశీర్వాదంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచాను.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో నేడు మంత్రిగా ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధితోపాటు నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసేవలో రోజుకు 18 గంటలు శ్రమిస్తున్నాను.. మీకోసం విశ్రాంతి కూడా తీసుకోకుండా పనిచేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు లయన్స్ కమ్యూనిటీ హాల్లో ఉభయగోదావరి జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గెలుపును కోరుతూ ఆదివారం జరిగిన పాలకొల్లు నియోజకవర్గస్థాయి కూటమి ముఖ్య నాయకుల విస్తృత సమావేశంలో మంత్రి నిమ్మల మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో రాజశేఖర్ గెలుపు ఏకపక్షం కావాలని అందుకు ఆయనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వెయ్యాలని పట్టభద్ర ఓటర్లందరినీ కలిసి కోరాలన్నారు. గడిచిన 8 నెలల కూటమి పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం, జరగబోయే స్థానిక సంస్థలను కైవసం చేసుకునేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపు ప్రభావితం చేస్తుందన్నారు. రాష్ట్ర శాసనసభతో పాటు శాసనమండలిలోనూ కూటమి మెజార్టీగా ఉండాలంటే ఎమ్మెల్సీ గెలుపు చారిత్రాత్మక అవసరం అన్నారు. ప్రతి ఒక్కరు బూత్‌స్థాయి నుంచి బాధ్యత తీసుకోవాలని మంత్రి రామానాయుడు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్రమాట్లాడుతూ రాజశేఖర్ గెలుపులో కూటమి శ్రేణులు సమష్టిగా పనిచేయాలని, పాలకొల్లు నియోజకవర్గంలో మంచి మెజార్టీ తీసుకురావాలని తెలిపారు.

**పదవి పోతుందనే భయంతోనే..**

ఐదేళ్ల పాటు మోసాలు, దోపిడీ, విధ్వంసానికి పాల్పడ్డారని... అందుకే ప్రజలు ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా జగన్ ను ఇంటికి సాగనంపారని నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. జగన్ దుర్మార్గపు చేష్టలను ప్రజల గమనిస్తూనే ఉన్నారని అన్నారు. జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వస్తోంది ప్రజలపై ప్రేమతో కాదని, ప్రజా సమస్యలపై చర్చించడానికి కాదని... తన పదవి పోతోందనే భయంతోనే అసెంబ్లీకి వస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుబు విమర్శించారు. ఎమ్మెల్యే పదవిని కాపాడుకోవడానికే అసెంబ్లీకి వచ్చేందుకు సిద్ధమయ్యారని స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో టీడీపీ పాలకొల్లు నియోజకవర్గ పరిశీలకుడు పెచ్చెట్టి చంద్రమౌళి, కూటమి నాయకులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కోడి విజయభాస్కర్, మామిడి శెట్టి పెద్దిరాజు, మహమ్మద్ జానీ, తుల రామలింగేశ్వరరావు, జక్కంపూడి కుమార్, పెనుమచ్చ రాంబద్రం రాజు, బొప్పన హరికిషోర్, బోనం నాని, పెనుమచ్చ సత్యనారాయణ రాజు, పాలవలస తులసిరావు, దాసరి రత్నం రాజు, కడలి గోపి, పొట్నూరి శ్రీనివాస్, ఇంటి శ్రీరాముడు, శిడగం సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటేలా

# శ్యామలాంబ సిరిమాను సంబరాలు

### అంకురార్పణలో పాల్గొన్న మంత్రి సంధ్యారాణి



సాలూరు, చైతన్యరథం) : సాలూరు ఇలవేలుపు శ్యామలాంబ అమ్మవారి పండగ కు ఆదివారం అంకురార్పణ జరిగింది. ఇందులో భాగంగా సిరిమాను చెట్టు ఊరేగింపు జరిగింది. ఉత్సవంలో మంత్రి సంధ్యారాణి పాల్గొన్నారు. అమ్మవారి వార్షిక పండగను 15 సంవత్సరాల విరామం తర్వాత మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో మే 18, 19, 20 తేదీలలో ఘనంగా నిర్వహించడానికి భారీ ఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా, సంప్రదాయ పద్ధతిలో సిరిమాను చెట్టు ఊరేగింపును ఏర్పాటు చేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో మంత్రి గుమ్మడి సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ శ్యామలాంబ అమ్మవారి పండగలో భాగంగా సిరిమాను చెట్టు ఊరేగింపును ఎంతో ఘనంగా, వైభవంగా, భక్తిశ్రద్ధలతో, సంప్రదాయంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ ఉత్సవం ద్వారా సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూ, భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని పెంచేలా ఉంటుందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. సిరిమాను ఊరేగింపు రూట్ మ్యాప్:

సాలూరు పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమవుతుంది. అక్కడి నుంచి శ్రీ శ్యామలాంబ అమ్మవారి గుడి, శివాజీ బొమ్మ జంక్షన్, బోసుబొమ్మ జంక్షన్, మామిడిపల్లి జంక్షన్, డబ్బివీధి కెహెచ్ స్కూలు, డబ్బివీధి రామమందిరం, పెదకోమటి పేట, కోటవీధి దుర్గమ్మ గుడి, శ్రీ వేంకటేశ్వర డీలక్స్ సెంటర్, మెయిన్ రోడ్, గొల్లవీధి, బోసుబొమ్మ సెంటర్, శివాజీ బొమ్మ జంక్షన్, నాయుడువీధి రామమందిరం వరకు కొనసాగుతుంది.



# కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటిని గెలిపించాలి

### బగ్గు రమణమూర్తి పిలుపు

నరసన్నపేట, (చైతన్యరథం): నరసన్నపేట మేఘన ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకాలపాటి రఘువర్మ గారి విజయానికి కృషి చేయడానికి అవసరమైన మద్దతు ను ఉపాధ్యాయ ఓటర్ల నుండి కోరడానికి ఉద్దేశించి ఏర్పాటు చేసిన నియోజకవర్గ ఎన్డీఎ కూటమి నాయకులు ప్రైవేటు ఉపాధ్యాయుల సమావేశంలో శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధ్యాపక వృత్తిలో ఉండి సమాజాన్ని తీర్చిదిద్దే గురువుల యొక్క మద్దతు మన ప్రజా ప్రభుత్వమైన మన ఎన్డీఎ ప్రభుత్వానికి ఎంతైనా ఉందని వారిని వ్యక్తిగతంగా కలిసి ఓట్లు ను అభ్యర్థించ వల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పాకాలపాటి రఘువర్మ, నియోజవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, అప్సర,ఆప్కా యూనియన్ సంఘాలు నాయకులు ప్రైవేటు విద్యాసంస్థల ఉపాధ్యాయులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సిక్కోలు ముద్దుబిడ్డ, ఎర్రన్న సేవలు ఎనలేనివి

**- ఘనంగా నివాళులర్పించిన**
**- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**
**- పాల్గొన్న టీడీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు**

శ్రీకాకుళం, (చైతన్యరథం): ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి కీర్తి ప్రతిష్టలను చాటి చెప్పిన మహోన్నత నేత స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడని, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కొనియాడారు. ఎర్రన్నాయుడు 68వ జయంతి కార్యక్రమాలు శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఎనలేని సేవలు అందించారని, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకునిగా అటు పార్టీకి ఇటు ప్రజలకి మరువలేని నాయకత్వం అందించగలిగారన్నారు. ఆయన ఆశయాలు అందరికీ మార్గదర్శకమని అన్నారు. తెలుగువాడి గొంతు ఐక్యరాజ్యసమితిలో వినిపించి తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి తెలిపే విధంగా మహోన్నత నాయకునిగా పేరు పొందారని ఆయనను ఈ తెలుగుజాతి ఎన్నటికీ మరువలేదని తెలిపారు. ఆయన జ్ఞాపకాలు ఆయన నాయకత్వం క్రమశిక్షణ, పట్టుదల అన్నీ కూడా నేటి తరానికి ఎంతో అవసరమని ఆయన చూపే మార్గమే ఎంతో మహోన్నతమైన స్థాయికి తీసుకువెళు తుందని అన్నారు. ఎన్నటికీ తెలుగుజాతి ఇటువంటి నాయకుడిని మరువలేదని శ్లాఘించారు. శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి, తెలుగు రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించారని, ఎన్నటికీ ఈ తెలుగు గడ్డ మరువని నాయకుడని అన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి ఎంతో అవసరమని, ఆయన చూపే ప్రేమ అభిమానాలు గౌరవం రానున్న తరానికి కూడా ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఆయన చూపే మార్గం అందరికీ ఆదర్శమని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ గారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం తీసుకువచ్చేది తెలుగుదేశం పార్టీ అయితే తెలుగుదేశం పార్టీని మహోన్నత స్థాయికి తీసుకు వెళ్లే ఘనత ఎర్రన్నకి దక్కుతుందని. అన్ని తరాలకి ఆదర్శవంతుడిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, క్యాడర్ , ప్రజలు పాల్గొన్నారు.



**పాలకొండలో...**

పాలకొండ టీడీపీ ఇంచార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో మాజీ జిల్లాపరిషత్ ఉపాధ్యక్షులు ఖండాపు వెంకటరమణ మూర్తి, మాజీ పాలకొండ టౌన్ అధ్యక్షులు గుమ్మిడి సింహాద్రి, నాయకులు కార్యకర్తలు సమక్షంలో సిక్కులు ముద్దుబిడ్డ కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కింజరాపు. ఎర్రం నాయుడు 68వ జయంతి వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఖండాపు వెంకటరమణ గారు మాట్లాడుతూ ఎర్రం నాయుడు జిల్లాకి ఎన్నో సేవలందించారాని కొనియాడారు. ఈ కార్యక్రమం లో 2వార్డ్ కౌన్సెలర్ ఆకుల, మల్లీశ్వరి గారు, రెండో వార్డ్ కౌన్సిలర్ ప్రతినిధి ఆకుల కుమార్ పక్కి రవికుమార్, ఎన్ని బాబ్జి నాయుడు,బుగత పైడిరాజు, గుమ్మడి గోవిందరావు పిన్నింటి. వెంకటరమణ, సాసుబిల్లి బుజ్జి,శాసపు సర్వారావు, గణపతిరావు,గర్భనా శ్రీను,వీరఘట్టం, పాలకొండ, సీతంపేట మండల టీడీపీ నాయకులు కార్యక్రమం లో పాల్గొన్నారు.

**నిమ్మాడలో...**

సిక్కోలు ముద్దుబిడ్డ, కేంద్ర మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ కింజరాపు ఎర్రంనాయుడు 68 వ జయంతి సందర్భంగా విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారు ఎచ్చెర్ల నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిమ్మాడ గ్రామం చేరుకొని అంతట ఎర్రన్న కుటుంబ సభ్యులును కలిసి వారితో పాటు నాయుడు గారి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వారి ఘాట్ వద్దకు చేరుకొని పాదాల వద్ద పుష్పగుచ్చాలు ఉంచి ఆయన ఆత్మకి శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ ఘన నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్ఫూర్తి ప్రదాత స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడు తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి విశిష్టమైన సేవలు అందించారని, పార్టీ అధినాయకత్వం తర్వాత అంతే స్థానంలో ఉంటూ ఎదిగే కొద్దీ ఒదిగే లక్షణంతో పార్టీలో నాయకులందరిని కలుపుకుంటూ కార్యకర్తలకు భరోసాగా ఉంటూ, టిడిపి పార్టీ బలోపేతానికి ఆయన చేసిన రాజకీయ సేవలు మహోన్నతమైనవి. అలాగే వ్యక్తిగతంగా నేను రాజకీయ ఆరంగ్రేటం చేసిన రోజుల్లో పెద్దాయనను ఆదర్శవంతంగా తీసుకొని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఈరోజు నేను మెంబెర్ ఆఫ్ పార్లమెంట్గా ఈ స్థాయిలో ఉన్నానంటే, ఆ రోజుల్లో పెద్దాయన ఎర్రన్న నేర్పిన రాజకీయ ఓనమాలు, పార్టీ పట్ల విధేయత, నిబద్ధతతో ఉండటం ఆయన ఆదర్శవంతమైన జీవితం నుంచి నేర్చుకున్న పాఠాలే అని మీడియాతో ఆయనతోపాటు ఉన్న జ్ఞాపకాలను పంచుకొని, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం కేంద్ర మంత్రివర్యుల కింజరాపు రామ్మోహన్ నాయుడు , రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చం నాయుడు, అలాగే ఎర్రన్న సోదరులు ప్రసాద్, ప్రభాకర్తో కలిసి ఎర్రన్న జయంతి వేడుకలకు వచ్చిన నాయకులను, కార్యకర్తలను పలకరించుకుంటూ, పెద్దాయన జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ జయంతి వేడుకల్లో పాలుపంచుకున్నారు.



# పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

- ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ
- సంతృప్తిగా వెళ్లిన రైతులు



ఏలూరు, (చైతన్యరథం): పామాయిల్ రైతుల సమస్యల పరిష్కారానికి తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో గ్రేడింగ్ పేరుతో రైతులు తెచ్చిన ఆయిల్ పామ్ గెలలు ఏరివేత ఆపించేలా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ, ఆయిల్ పామ్ రైతులు ఎంపీ మహేష్ కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఏలూరు క్యాంపు కార్యాలయంలో ఎంపీ మహేష్ కుమార్ ను ఆదివారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఏలూరు జిల్లా పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో గ్రేడింగ్ పేరుతో రైతులు తెచ్చిన ఆయిల్ పామ్ గెలలు ఏరివేయడం వల్ల తాము ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు ఎంపీ మహేష్ కుమార్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పెదవేగిలో కొత్త ఆయిల్ ఫెడ్ కర్మాగారం నిర్మాణానికి అవసరమైన నిధులు ప్రభుత్వ నుంచి మంజూరు చేయించాలని రైతులు ఎంపీ మహేష్ కుమార్‌కు విన్నవించారు. తమరు చేసిన కృషి ఫలితంగా కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచడం వల్ల ఆయిల్ పామ్ గెలల ధర పెరిగి తాము సంతోషంగా ఉన్నామని రైతులు ఎంపీ మహేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించడానికి కృషి చేసిన విధంగానే పెదవేగి ఆయిల్ ఫెడ్ కర్మాగారంలో రికవరీ శాతం పేరుతో రైతుల తెచ్చిన గెలలు గ్రేడింగ్



చేస్తూ పక్కాని వచ్చిన గెలలు సైతం ఏరివేతను ఆపించడంతో పాటు అత్యాధునిక టెక్నాలజీతో పెదవేగిలో నూతన ఫ్యాక్టరీ ఏర్పాటుకు చొరవ చూపాలని రైతుల కోరారు. అన్నదాతల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ రైతుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

# గోదావరి తీరంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

ఉంగుటూరు, (చైతన్యరథం): నియోజకవర్గం గణపవరం గ్రామం వడ్డిగూడెం, కులంబిపేట, అల్లూరివారివీధి, బస్టాండ్ పరిసరప్రాంతాలలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి ఉభయ గోదావరి జిల్లాల కూటమి పట్టభద్రుల అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వ్రాసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కూటమి నాయకులం కలిసి కోరారు. ఈ కార్యక్రమం లో జనసేన మండల అధ్యక్షులు తోట శ్రీను, బీజేపీ మండల జనరల్ సెక్రటరీ వంటాకుల అప్పన్న, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాదే ఏసురత్న, కాళిదాసు రాజు, చిల్లా రాజకుమార్, తోట పవన్, కుసుమే వంశీ, ఈరింకి శ్రీను, తోట. వీరనాయుడు, సప్పా రాంబాబు, పసుపులేటి ఆదినారాయణ, బాలు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**రాజోలులో...**

రాజోలు,: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాజోలు నియోజకవర్గ ఎమ్మెల్సీ అబ్జర్వరర్ మజీ మంత్రి పీతల సుజాత స్థానిక శాసనసభ్యులు దేవ వర ప్రసాద్ ,అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా రాజోలు నియోజకవర్గం పరిధిలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కాంప్లెక్సు సఖినేటిపల్లి, రామేశ్వరం, అంతర్వేది కర, మోరి, పడమటి పాలెం, కేశనపల్లి, రాజోలు గ్రామాలకు, పీతల సుజాత, దేవ వరప్రసాద్ వెళ్లి



మొదటి ప్రాధాన్యత ఓటు పేరాబత్తుల రాజశేఖర్ కు వెయ్యాలని ఉపాధ్యాయులను అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాజోలు ఎమ్మెల్సీ అబ్జర్వరర్ మాజీ మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కీలక పాత్ర పోషించిన వర్గం ఉపాధ్యాయ వర్గం అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యలను ప్రతీ ఒక్క విషయాన్ని పరిష్కారించడానికి మంత్రి లోకేష్ ప్రయత్నం చేస్తున్నారని త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలకు పూర్తి పరిష్కారాన్ని ఎన్డీఏ ప్రభుత్వం ఇస్తుందని ప్రస్తుత పట్టబద్ధులై ఎమ్మెల్సీ ఎన్నికలకు రాజశేఖర్ కు ఉపాధ్యాయులంతా పూర్తి మద్దతు ఇచ్చి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చిటికెల రామ్మోహన్రావు, గుండుబొగుల పెద్ద కాపు, రుద్రరాజు వెంకట రామరాజు,ౕ కతా శ్రీనివాస్, చాగంటి స్వామి, ముప్పర్తి నాని, రుద్రరాజు రాజా, మంగెన భూదేవినాని, బందెల పద్మ, పినిశెట్టి బుజ్జి, సూరిశెట్టి శ్రీనివాస్, అడబాల విజయ్, చెల్లుబోయిన శ్రీనివాస్, బోళ్ల సతీష్, యెనుముల నాగు, ఆకుల నాయుడు, అంబటి చిన్న, కట్న రాజు, అయినవిల్లి సత్యనారాయణ, చెల్లింగి శ్రీనివాస్, మేడిద రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

**తునిలో...**

మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, తుని నియోజకవర్గ శాసనసభ్యురాలు యనమల దివ్య నాయకత్వంలో తొండంగి మండలం ఇంఛార్జి యనమల రాజేష్ ఆధ్వర్యంలో ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తులు రాజశేఖర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ తుని మండలం చేపురు గ్రామం, దుర్గా కాలనీ అమ్మవారి గుడి వద్ద గ్రాడ్యుయేట్స్ ఓటర్లతో సమావేశమై, జి ఎన్ టీ రోడ్డు ఓటర్లను డోర్ టు డోర్ కలిసి తుని నియోజకవర్గ పరిశీలకురాలు, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో తిరుమల కుమార్ ,సుర్ల లోవరాజు, తుని ఎన్నికల సమన్వయకర్త డాక్టర్ గంటల చిన్న రావు,మాజీ సర్పంచ్ ఎడ్ల అప్పాలరాజు, అబ్బాయిగారు, అరిగెల నరసింహం, ఎంపీటీసీ లోవ రాజు, చింతామనిడి సత్యనారాయణ, గాడి రాజబాబు, తొండంగి సూర్యప్రకాశరావు, గోవిందు, మార్కండేయులు, మోతుకు వెంకటేష్ ,మాజీ ఎం పి పి డి చిరంజీవి, నియోజకవర్గ కూటమి నాయకులు పాల్గొన్నారు.

**నిడదలవోలులో..**

పట్టభద్రులందరూ తమ తొలి ప్రాధాన్యత ఓటును ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి వేసి గెలిపించాలని నిడదవోలు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి బూరుగుపల్లి శేషారావు కోరారు. పట్టబద్రుల ఓటర్లతో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి అభ్యర్థిని అత్యదిక మెజార్టితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ఇంచార్జ్ బూరగడ్డ వేదవ్యాస్, నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ అబ్జర్వర్ దాసరి వీర వెంకట సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# సుందర వనాలుగా మునిసిపల్ పార్కులు : పురపాలక మంత్రి నారాయణ

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు నగర పరిధిలోని 44వ డివిజన్‌లోని మహబూబ్ ఖాన్ పార్క్, 4వ డివిజన్ శ్రీరామ్‌నగర్ పార్క్, సంతపేట గుంట బడిలో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాట్లకు, డిప్యూటీ మేయర్ రూపుకుమార్ యాదవ్, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, పిట్టి సత్య నాగేశ్వర రావు, కప్పిర శ్రీనివాసులు, కప్పిర రేవతి, రంగన్న ముఖ్య నాయకులు, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ నందన్, పలువురు ఉన్నతాధికారులతో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పురపాలక శాఖామంత్రి మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ పిల్లలకు పెద్దలకు వేరువేరుగా ప్లే, జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేస్తామన్నారు.

నగరంలోని అన్ని పాఠశాలలలో ఆట స్థలాల రూపురేఖలు మారుస్తామన్నారు. ఖజానాలో డబ్బులు లేకపోయినా ఒక్కొక్కటీ అభివృద్ధి చేస్తామన్నారు. 2014-19లో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలను అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు 2014లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ముఖ్యంగా పార్కుల్లో పిల్లలు ఆట వస్తువులను పెద్దలకు వ్యాయామ పరికరాలను ఏర్పాటు చేశామన్నారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం వాటి ఆలనా పాలన పట్టించుకోకపోవడంతో వ్యాయామ పరికరాలు తుప్పు పట్టి మూలనపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం మున్సిపాలిటీకి ప్రజలు చెల్లిస్తున్న పన్నులను దారి మళ్ళించి మున్సిపల్ పార్కులను నాశనం చేసిందని విమర్శించారు. సిఎఫ్ఎంఎస్ నిధులను అడ్డదిడ్డంగా ఖర్చు పెట్టారన్నారు. 2019లో రూ. 5350 కోట్ల నిధులు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికీ 153 లీటర్ల త్రాగునీరును అందించాలని సంకల్పించామన్నారు. ఆ నిధులను సైతం వైసిపి ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలను ముఖ్యమంత్రి చంద్రబాబు అపార అనుభవంతో గత ఎనిమిది నెలల కాలంలో సరిదిద్దామన్నారు. నాలాల్లో చెత్తను తొలగించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. ప్రధానంగా ప్రజలకు రక్షిత త్రాగునీరు అందించే కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం చెప్పారన్నారు.నెల్లూరు నగరంలో మూడు వేల స్ట్రీట్ లైట్లు 40 కిలోమీటర్ల మేర కొత్తవి ఏర్పాటు చేశామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రక్షిత త్రాగునీటి కోసం 2014లో తాను మంత్రిగా ఉన్న సమయంలో 1100 కోట్లు హడ్కో నిధులు తీసుకొచ్చి 90 శాతం పనులు పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం మారడంతో పనులు ఆగిపోయాయన్నారు. నెల్లూరు నగరాన్ని దోమల రహిత నగరంగా మార్చేందుకు అవసరమైన ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. ప్రస్తుతం 165 కోట్లతో ఆయా పనులను పూర్తి చేసేందుకు నిధులు తీసుకొస్తామన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి పనులను ప్రారంభిస్తామని వెల్లడించారు. మరో మూడు నెలల్లో నెల్లూరులోని అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్మెంట్ ప్లే ఎక్విప్మెంట్ ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపాలిటీలు స్వయం ప్రతిపత్తి గల సంస్థలు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 123 మున్సిపాలిటీల్లో ప్రజలు కట్టిన పనులు వారికే ఖర్చు చేస్తామని ప్రకటించారు. ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుండి ప్రజలు మున్సిపాలిటీకి చెల్లించిన పనులను ఆయా మున్సిపాలిటీలు అభివృద్ధికే ఖర్చు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. త్వరలో నెల్లూరు నగరంలో హాట్కోనిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను తిరిగి ప్రారంభించి పూర్తి చేస్తామన్నారు. సంతపేట గుంట బడిలో మూడున్నర ఎకరాల క్రీడా మైదానం చెత్తాచెదారాలతో నిండి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. గ్రౌండ్లో చెత్తను తొలగించి, క్రికెట్ వాలీబాల్, హాకీ తదితర క్రీడలు ఆడుకునేందుకు వీలుగా గ్రౌండును సిద్ధం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే మార్నింగ్ వాక్ కోసం వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# బందరు పోర్టుకు నిధులివ్వండి

**- పోర్ట్ అనుసంధాన రోడ్లను గురించి చర్చించిన ఎంపి బాలశౌరి**

**- సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ**



విజయవాడ, (చైతన్యరథం): విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం నేషనల్ హైవే, పోర్టు అధికారులతో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాల శౌరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి ఇక్కడి సమస్యలను, త్వరలో పూర్తీ కానున్న బందరు పోర్ట్ ను దృష్టిలో ఉంచుకొని పోర్ట్ కు అనుసంధానించ వలసిన రోడ్ల నిర్మాణం కోసం అవసరమైన నిధుల మంజూరు గురించి కోరగా, మంత్రి స్పందించి సంబంధిత పనులను వెంటనే పూర్తీ చేసి నివేదికలు సమర్పించవలసినదిగా అధికారులను ఆదేశించారు. ఈ విషయమై సదరు అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానంగా బందరు పోర్ట్ నుండి మాచవరం రైస్ మిల్ సెంటర్ వరకు 3.7 కి.మీ. వరకు 4 వరసల గ్రీన్ ఫీల్డ్ రహదారి అభివృద్ధి, మరల మాచవరం రైస్ మిల్ సెంటర్ నుండి నేషనల్ హై వే 65 వద్ద నున్న అండర్ పాస్ వరకు 4 కి.మీ. వరకు ప్రస్తుతం ఉన్న 2 వరసల రహదారిని 4 వరసల రహదారిగా అభివృద్ధి పరచడానికి అవసరమైన చర్యలు తీసుకోనవలసినదిగా అధికారులను కోరడమైనది. తదుపరి మంగినపూడి బీచ్ రోడ్ నుండి మచిలీపట్నం వరకు 8 కి.మీ. వరకు రోడ్డును 4 వరసల రహదారిగా అభివృద్ధి చేయడానికి అవసరమైన నివేదికలు తయారుచేయ వలసినదిగా కోరడం జరిగింది. పై రెండు రోడ్లలో అవసరమైన చోట్ల రైల్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం కోసం సమర్పించే నివేదికలలో నిధుల కోసం ప్రతిపాదనలు తయారు చేయవలసినదిగా అధికారులకు సూచించారు.



# ఆలపాటికి అండగా ఉండాలి

**- పట్టభద్రులకు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పిలుపు**



పెడన. (చైతన్యరథం): ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టా భద్రుల ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు పట్టభద్రులు అండగా ఉండాలని పెడన శాసనసభ్యులుకాగిత కృష్ణ ప్రసాద్ కూటమి నాయకులు కోరారు ఆదివారం పెడన మండలం బల్లిపర్రు గ్రామంలో విస్తృతంగా పార్టీ నాయకులతో కలిసి అలపాటి రాజాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం చేశారు. సాధారణ ఎన్నికల్లో కూటమికీ ఏ విధంగా అయితే మెజారిటీ ఇచ్చారో పట్టభద్రుల ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థి అలపాటి రాజాకు మద్దతు ఇవ్వాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, అధ్యాపక, ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిస్కారం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, మంచి పాలన అందిస్తున్న కూటమికీ అండగా ఉండాలని కోరారు.

# కన్నా గురించి మాట్లాడితే కాళ్ళిరగ్గొడతాం

**- మాజీ మంత్రి అంబటి రాంబాబుపై ఎమ్మెల్యే కన్నా అనుచరుల ఫైర్**



సత్తెనపల్లి, (చైతన్యరథం): ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన విమర్శలను ఎమ్మెల్యే అనుచరులు తీవ్ర స్థాయిలో తిప్పి కొట్టారు. ఆదివారం నిర్వహించిన మిడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. నువ్వు గత ఐదేళ్లు మీ తమ్ముడుతో నియోజకవర్గంలో అనేక రకాలుగా మైనింగ్ భూకబ్జాలు దోపిడీలు ఆఖరికి తురక గంగమ్మ కుమారుడు డ్రైనేజీ కాలువలో పడిచనిపోతే సీఎం రిలీఫ్ ఫండ్ కి కూడా లంచం అడిగిన దౌర్భాగ్యపు పరిపాలన నీది. అనేక రకాలుగా మీ తమ్ముడిని అడ్డం పెట్టుకొని దోపిడీ చేయించిన నువ్వు. మీ వైసీపీ అధిష్టానం మీ తమ్ముని దూరం పెట్టిన సంగతి నియోజకవర్గం ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలియదా? .కన్నా లక్ష్మీనారాయణ గురించి మాట్లాడతారా. ఇక్కడ నియోజకవర్గానికి నువ్వు పనికిరావని ప్రజలు నిన్ను ఇంటికి పంపినా ఆఖరికి మీ పార్టీ కూడా నువ్వు పనికిరావని. ఇన్చార్జిగా భార్గవ్ రెడ్డిని పెట్టిన కూడా నువ్వు సిగ్గు లేకుండా ఈ నియోజకవర్గానికి వస్తు కన్నా లక్ష్మీనారాయణను విమర్శిస్తున్నారు. నీకు దమ్ముంటే బహిరంగ చర్చకు రా. మేము సిద్ధం .నువ్వు సిద్ధమా. జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్ర జైలు యాత్ర. ఇప్పుడు రైతుల యాత్ర పెట్టాడు. వాస్తవానికి ఐదు సంవత్సరాలు రైతులకు తీరని అన్యాయం చేసింది మీ ప్రభుత్వం కాదా. గుంటూరు మిర్చి యార్డుని దోచుకు తిన్నది మీ లేళ్ల అప్పిరెడ్డి కాదా? మీరు ఇవాళ మిర్చి యార్డు దగ్గరికి వచ్చి ముసలి కన్నీరు కారిస్తే నమ్మే రైతులు ఉన్నారా. అసెంబ్లీకి వచ్చి మాట్లాడలేని దౌర్భాగ్యులు మీరు. కన్నా గురించి చంద్రబాబు నాయుడు గురించి .మాట్లాడే అర్హత కోల్పోయారు ఈ రాష్ట్ర ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసిన మీకు సిగ్గు రాలేదు ఇకనైనా ప్రజా సమస్యల మీద పనిచేయండి తప్ప ఇలాంటి నీచమైన కారు కూతలు కూసారంటే ఆడవాళ్ళ చేత చెప్పు దెబ్బలు తింటారు కూటమి నాయకుల జోలికొస్తే సహించేది లేదు. ఖబడ్దార్ అంబటి రాంబాబు. జగన్మోహన్ రెడ్డి. అని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి అంబికా . నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గొర్రెపాటి సుశీల. పార్లమెంటు కమిటీ మెంబర్స్. బి రాజేశ్వరి ఆండాళ్ళు మండల అధ్యక్షురాల్లు. సీతమ్మ.మల్లేశ్వరి .రజిని తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు స్వర్గీయ ఎర్రన్నాయుడు

**టీడీపీ కార్యాలయంలో ఘనంగా 68వ జయంతి - నివాళులర్పించిన ఎమ్మెల్యే రాము, నాయకులు**



గుడివాడ, (చైతన్యరథం): :ధైర్యం, నిజాయితీ, ఆత్మీయత కలబోసిన నాయకుడు ఎర్రన్నాయుడని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ టిడిపి నాయకులు స్వర్గీయ ఎర్రన్నాయుడు 68వ జయంతి వేడుకలనుగుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక)లో ఆదివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి నాయకులు ఎర్రన్నాయుడు చిత్రపటానికి నివాళులర్పించి... జోహార్ ఎర్రన్న అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.. ఎర్రన్నాయుడు ఆదర్శాలు, పోరాట స్ఫూర్తి బీసీలతో పాటు బడుగు, బలహీన వర్గాల వారందరికీ వరమయ్యాయని కీర్తించారు. పేదల పెన్నిధిగా, ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా, పార్లమెంటులో ఆంధ్రుల గంభీర వాణిగా విరాజిల్లారని గుర్తు చేశారు.ఎర్రన్నాయుడు పేరు కుల, మత, వర్గ, ప్రాంతీయ రాజకీయాలకు అతీతమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధిగా ఉత్తరాంధ్ర ప్రజల మనసు గెలుచుకోవడంతో పాటు, పేదవారి గుండెల్లో ఎర్రన్నాయుడు నిలిచారని, పేదలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే రాము అన్నారు.గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, బిజెపి కన్వీనర్ దావులూరి సురేంద్రబాబు, టిడిపి నాయకులు రెడ్డి షణ్ముఖ, వంగపండు ఆదినారాయణ, అడుసుమిల్లి శ్రీనివాస్, సింగవరపు ప్రభాకర్, గొర్రెల నరేంద్ర, అమర్ బాబు, పలువు టిడిపి నాయకులు జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాల అమల్లో టీడీపీ ముద్ర

### టీడీపీలోకి కొనసాగుతున్న చేరికలు
### సాదరంగా ఆహ్వానించిన సర్వేపల్లి ఎమ్మెలే సోమిరెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తూ సర్వేపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసుకుంటున్నామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్



రెడ్డి పేర్కొన్నారు. నిన్న చెముడుగుంట సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు కీలక నాయకులు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఆదివారం పేడూరు ఉప సర్పంచ్‌తో కలిసి 70 కుటుంబాలు చేరి వైసీపీని ఖాళీ చేశాయన్నారు. తనకు సొంతూరుతో సమానమైన పేడూరు అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీది ప్రత్యేక ముద్ర వేశానన్నారు. గతంలోనే పేడూరు – చింతోపుల మధ్య తారు రోడ్డు నిర్మించామన్నారు. ఈ రోడ్డుతో రైతుల రాకపోకలకు మార్గం సుగమం కావడంతో పాటు భూముల విలువ భారీగా పెరిగిందని వెల్లడించారు. కృష్ణారెడ్డిపాళెం నుంచి మాచర్లవారిపాళేనికి గతంలోనే రోడ్డు మంజూరు చేయగా వైసీపీ ప్రభుత్వంలో పక్కన పెట్టేశారు. ఆ రోడ్డు పనులను కూడా చేపడతామన్నారు. పేడూరు పంచాయతీ పరిధిలో రూ. 35 లక్షలతో సిమెంట్ రోడ్ల నిర్మాణంతో పాటు తాగునీటి పథకాల పనులు చేస్తున్నామన్నారు. వరిపొలాల్లో చేపట్టిన బీపీసీఎల్ పైపులైను పనులతో పంట ధ్వంసం అవుతుండటంపై అభ్యంతరం తెలిపి పేడూరు రైతులకు టీడీపీ తరుపున అండగా నిలిచామన్నారు. ప్రస్తుతం పైపులైను పనులను ఆపడంతో పాటు బాధిత రైతులకు తమిళనాడులో పరిహారం ఇచ్చిన తరహాలోనే ఇక్కడ కూడా ఇవ్వాలని కోరామన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

### హరితమ్మ, నిశ్చల్ నాగిరెడ్డి భూమిపూజ

చిన్నమండెం, (చైతన్యరథం): చిన్నమండెం మండలం, చాకిబండ గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర రవాణా,యువజన,క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ, తనయుడు నిశ్చల్ నాగిరెడ్డి ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని ఇందులో భాగంగా ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధి లైట్లు, తదితర మౌలిక వసతులు కల్పించి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దరిమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో



# కనిగిరిలో మెగా జాబ్‌మేళా

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి, (చైతన్యరథం): నియోజకవర్గాన్ని నిరుద్యోగ రహిత ప్రాంతంగా మార్చేందుకు ఎంప్లాయ్ మెంట్ రిజిస్ట్రేషన్ సెల్ ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను అమరావతి గ్రౌండ్స్‌లో విడుదల చేశారు. 10వ తరగతి నుంచి పీజీ వరకు చదివిన వారు తమ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అర్హులైన వారిని గుర్తించి వారికి జాబ్ మేళా ఏర్పాటు చేసి తద్వారా ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. కనిగిరి ప్రాంత వాసులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



# సిద్ధేశ్వరునికి పట్టువస్త్రాలు

### సమర్పించిన ఎమ్మెల్యేలు పులవర్తి, అమరనాథరెడ్డి

తలకోన, (చైతన్యరథం): మహాశివరాత్రి సందర్భంగా తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు, పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ రెడ్డి ఆదివారం పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ఘనంగా గోపూజ నిర్వహించారు. తలకోనకు విచ్చేసిన ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

### పెయింట్ దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు పట్టణంలోని రిజిస్టార్ ఆఫీస్ కాంప్లెక్స్ లో గంటెన రవికుమార్ యడవల్లి బాలు, చేరెడ్డి యర్రారెడ్డి, లు నూతనంగా ఏర్పాటు చేసిన రెటీనా పెయింట్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. . షాప్ లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేశారు. వ్యాపార రంగంలో మంచి లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్య సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 27న నిమ్మ మహేశ్వరుని రథోత్సవం

మార్కాపురం, (చైతన్యరథం): ఈనెల 27వ తేదీన పొదిలిలోని శ్రీ నిమ్మ మహేశ్వర స్వామి వారి రథోత్సవం సందర్భంగా కరపత్రాలు, గోడ పత్రికలను స్వగృహములో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డిఆవిష్కరించారు. కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగుదేశం నాయకులు, పలువురుభక్తులు పాల్గొన్నారు.



# ఉదయగిరి సమగ్రాభివృద్ధి అందరి లక్ష్యం

**- మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి వెల్లడి**

**- ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై ఆరోపణలకు ఖండన**



వింజమూరు, (చైతన్యరథం): ఉదయగిరి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అంతా కలిసి పనిచేయాలని ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వింజమూరు టిడిపి జనసేన బిజెపి నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అంచలంచెలుగా నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నారు అన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పరిపాలన కొనసాగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ తరపున ఉదయగిరి నియోజకవర్గంలో పోటీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌ను ఈ ప్రాంత ప్రజలు అక్కున చేర్చుకొని అత్యధిక మెజార్టీతో గెలిపించారన్నారు. ప్రజాసేవకై ఐశ్వర్యాలను వదులుకొని కోట్లాది రూపాయలు వెచ్చించి, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వినూత్నంగా ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టి మెట్ట ప్రాంత ప్రజలకు దగ్గరయ్యారన్నారు. అదే సంకల్పంతో ఉదయగిరిని అన్ని రంగాలుగా అభివృద్ధి చేసేందుకు ముందుకెళ్తున్నఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై నిరాధారమైన ఆరోపణలు చేయడం హేయమైన చర్య అన్నారు. ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ మధ్యకాలంలో కొన్ని పత్రికలు, చానల్స్, యూట్యూబ్లో, నిర్ధారణ లేని వార్తలను ప్రచురిస్తున్నారని వెల్లడించారు. ఉదయగిరి వాసులుగా ఈ ప్రాంత అభివృద్ధిని కోరుకోవాలే గాని, అడ్డంకులు సృష్టించకూడదన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా మీడియా పని చేయాలన్నారు. ప్రతిపక్ష నాయకులకు కూడా వీటిని చూసి ఆరోపణలు చేస్తున్నారని వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మీడియా ప్రతినిధులు కూడా నాయకులతో కాకుండా నేరుగా ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. ఇక్కడ కష్టాలు అనుభవించి అభివృద్ధి చెందిన దేశమైన అమెరికాకి వెళ్లి, అక్కడ స్థిరపడి, భరతమాత బిడ్డగా పుణ్యభూమి ఋణం తీర్చుకునేందుకు ఇక్కడికి వచ్చిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌పై ఆరోపణలు చేస్తే ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. అధికారంలో ఉన్నప్పుడు కొద్దిమంది నాయకులకు, చిన్న చిన్న మనస్పర్థలు ఉండటం సహజమన్నారు. కుటుంబ కలహాలను, గడప దాటకముందే పరిష్కరించుకోవాలన్నారు. రోడ్డున పడితే పక్కన వారికి అవకాశం ఇచ్చినట్లు అని తెలుసుకోవాలన్నారు. అందరం సమష్టిగా కృషిచేసి ఉదయగిరిని అన్ని రంగాలుగా అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

# సుబ్రహ్మణ్యుడి సేవల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత

**- మాఘమాసం చివరి ఆదివారం సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవం, వైద్య శిబిరం**

**- అన్నదానాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.. ఎడ్ల పోటీలకు వచ్చిన రైతులతో మాటామంతీ**

అనంతపురం, (చైతన్యరథం): జిల్లాలో ప్రసిద్ధి చెందిన గార్లదిన్నె మండలం కోటంక సమీపంలోని శ్రీ గుంటి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మాఘమాసం ఉత్సవాల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. మాఘమాసం చివరి ఆదివారం కావడంతో పెద్ద ఎత్తున ఉత్సవాన్ని నిర్వహించారు. గార్లదిన్నె మాజీ జడ్పీటీసీ విశాలాక్షి దంపతుల ఆహ్వానం మేరకు ఆమె క్షేత్రానికి వెళ్లారు. శింగనమల నియోజకవర్గ టూమెన్ కమిటీ సభ్యులు కేశవరెడ్డి, నర్సానాయుడు, రామలింగారెడ్డి ఇతర నాయకులతో కలిసి ఆమె స్వామి వారిని దర్శించుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల కోసం



ఏర్పాటు చేసిన అన్నదాన కారక్రమాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత భక్తులతో కలిసి ఆమె సహపంక్తి భోజనం కూడా చేశారు. ఉత్సవాల నేపథ్యంలో ఇక్కడ ఎడ్ల పోటీలు నిర్వహించారు. అక్కడ పోటీలకు వచ్చిన రైతులను పలుకరించారు. ఏ ప్రాంతం నుంచి వచ్చారు. పోటీల్లో పాల్గొంటున్న ఎడ్ల గురించి ఆరా తీశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మాఘమాసంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆ స్వామి వారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఇతర పెద్ద ఎత్తున ఉత్సవాలను నిర్వహించిన వారిని ఆమె అభినందించారు.





# మంత్రి సవిత సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

పెనుకొండ, (చైతన్యరథం): సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన  వైసీపీ నాయకులు శ్రీనివాసుల, జయరామప్ప  రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంత్రి సవిత  వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. టీడీపీలో శ్రేణులకు లభిస్తున్న ఆదరణ చూసి చేరామని వైసీపీ నేతలు చెప్పారు. తమ పార్టీలో పని చేసేవారికి ఎప్పటికీ గుర్తింపు ఉంటుందని మంత్రి సవిత చెప్పారు. పథకాలను ప్రచారం చేసి పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు.



# రైతులకు ఉపయోగపడే టెక్నాలజీని అభివృద్ధి చేయాలి

**- టీడీపీ నేత పరిటాల శ్రీరామ్**

**- రాప్తాడులో రైతు బడి అగ్రిషో కు విశేష స్పందన**

**- ప్రదర్శనను తిలకించిన వేలాది మంది రైతులు**

అనంతపురం, (చైతన్యరథం):మారుమూల ప్రాంతాల్లోని రైతులకు కూడా ఉపయోగపడే విధంగా టెక్నాలజీ రావాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆకాంక్షించారు. రాప్తాడు మండల కేంద్రానికి సమీపంలో ఏర్పాటు చేసిన రైతు బడి అగ్రీ షో చివరి రోజు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతు బడి య్యూట్యూబ్ ఛానల్ నిర్వాహకుడు రాజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300కంపెనీలు 700పరికరాల వరకు ఏర్పాటు చేశాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ ప్రదర్శనను వేలాది మంది రైతులు తిలకించారు. రెండవ రోజు శ్రీరామ్ ఈ ప్రదర్శన వద్దకు వచ్చి అక్కడ ఏర్పాటు చేసిన ప్రతి స్టాల్ ను తిలకించారు. కంపెనీ వివరాలు వారు అందిస్తున్న నూతన టెక్నాలజీ, వ్యవసాయ పద్ధతుల గురించి ఆసక్తిగా తెలుసుకున్నారు. ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేసిన ప్రతి కంపెనీ ప్రతినిధికి ఆయన రైతు బడి తరుపున మెమోంటో అందజేసి సన్మానం చేశారు. అనంతరం రైతు బడి రాజేంద్ర రెడ్డి ఈ ప్రదర్శన ఏర్పాటు చేసేందుకు సహకరించినందుకు శ్రీరామ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున వ్యవసాయానికి సంబంధించిన స్టాల్స్ రాప్తాడు ప్రాంతంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. 3వందల కంపెనీలు ఇక్కడికి తరలివచ్చిన రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఎరువులు, రసాయనాల వినియోగం వంటి వాటి గురించి ఓపిగ్గా వివరించారన్నారు. ఇలాంటి స్టాల్స్ లేదా కొత్త పద్ధతులను రైతులు టీవీల ద్వారానో లేక ఇతర మాధ్యమాల ద్వారా చూస్తే పూర్తి స్థాయిలో అర్థం కాదని.. ఇలా నేరుగా చూస్తేనే వాటి గురించి అర్థమవుతుందన్నారు. అందుకే ఎక్కడ ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేసినా తప్పకుండా వెళ్లాలన్నారు. వ్యవసాయంలో రైతులకు ఉపయోగపడే విధంగా ఎలాంటి సాంకేతికత వచ్చినా.. ఎలాంటి మెళుకవలు చెప్పినా పాటించాలన్నారు. అంతిమంగా రైతులకు పెట్టుబడులు తగ్గించడం, నూతన పంటల వైపు వెళ్లేలా చూడటం, పెట్టిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు రావడం అన్నది ముఖ్యమన్నారు. ఇంత భారీ స్థాయి ప్రదర్శనను రాప్తాడులో ఏర్పాటు చేసినందుకు రాజేంద్ర రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఉపయోగపడే ఇలా కార్యక్రమాలు ఎవరు చేసినా తమ వంతు సహకారం అందిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు. మరోవైపు రైతుబడి రాజేంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సహకారంతోనే ఇంత పెద్ద ప్రదర్శన ఇక్కడ ఏర్పాటు చేశామన్నారు. మూడు రోజుల పాటు 3వందల కంపెనీల ప్రతినిధులు ఇక్కడ శ్రమించారన్నారు. గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించడం, రైతుకు వ్యవసాయాన్ని లాభసాటి చేయడమే తమ లక్ష్యమని రాజేంద్రరెడ్డి తెలిపారు




# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సద్వినియోగం చేసుకోండి

**- పీఎంజేపవై చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**- సీఎం చంద్రబాబు విజన్‌తోనే ప్రగతిపథంలో  డ్వాక్రా సంఘాలు**

రాప్తాడు, (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ప్రధానమంత్రి అనుచిత్ జాతి అభ్యుదయ యోజన (పీఎంజేఏవై) పథకం కింద రాప్తాడు నియోజకవర్గంలో పలువురు మహిళలకు రుణాలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే సునీత తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాల్లోని షెడ్యూల్ కులాల లబ్ధిదారులకు పీఎంజేఏవై పథకం కింద 8మందికి 12లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఇందులో ప్రతి యూనిట్ కు 50 వేల రూపాయల సబ్సిడీ ఇవ్వనున్నారు. యూనిట్ మొత్తం విలువలో 10శాతం లబ్ధిదారుడు చెల్లించగా.. తక్కిన మొత్తాన్ని యూనిట్ విలువను బట్టి రుణం రూపంలో అందిస్తారు. ఈ రుణం మొత్తాన్ని సున్నా వడ్డీతో 24 వాయిదాలలో లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది. రుణాల లబ్ధిదారులు ఎమ్మెల్యే సునీతతో పాటు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళా సంఘాలను ఏర్పాటు చేశారని.. ఇది వారిని స్వయం ఉపాధి వైపు నడిపించడమే కాకుండా ఎన్నో రకాలుగా ఉపయోగపడుతోందన్నారు. సంఘాలలోని షెడ్యూలు కులాల మహిళల అభ్యున్నతి కోసం సున్నా వడ్డీతో, సబ్సిడీతో కూడిన రుణాలను మంజూరు చేశారన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఈ రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలు క్రమం తప్పకుండా చెల్లించాలని సూచించారు. మహిళలు తీసుకున్న ప్రతి రుణం ద్వారా వ్యాపారం, ఇతర వాటిల్లో రాణించాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో ఇంకా ఎక్కువ మొత్తంలో సబ్సిడీ రుణాలు మంజూరయ్యేలా చూస్తామన్నారు. షెడ్యూల్ కులాల వారికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.





చైతన్యరథం



# ఏఐ రంగంలో దేశం మరింత ముందుకెళ్లాలి: మోదీ

కృత్రిమ మేధ (AI) వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న తరుణంలో ఈ సాంకేతికతను వినియోగించుకొని దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రతి నెలా చివరి ఆదివారం నిర్వహించే 'మన్‌కీ బాత్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ మేధ వినియోగం గురించి ప్రస్తావించారు. తెలంగాణ రాష్ట్రంలో ఓ ఉపాధ్యాయుడి కృషిని ప్రత్యేకంగా అభినందించారు. అంతరిక్ష రంగంలో ఏటా పురోగతి సాధిస్తున్నామన్నారు.

ఇస్రో 100వ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతంగా పూర్తిచేయడం దేశానికే గర్వకారణం అని మోదీ కొనియాడారు. అంతరిక్షశాస్త్ర సరిహద్దులను అధిగమించాలనే దేశ బలమైన సంకల్పానికి ఇది నిదర్శనమని తెలిపారు. గత 10 సంవత్సరాల్లో దాదాపు 460 ఉపగ్రహాలను లాంచ్ చేసినట్లు తెలిపిన ఆయన.. అంతరిక్ష రంగంలో ఏటా పురోగతి సాధిస్తున్నామన్నారు. చంద్రయాన్ విజయం దేశానికి ఎంతో గర్వకారణం అని తెలిపారు. అంతరిక్ష రంగంపై యువత కూడా ఆసక్తి చూపుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇస్రో బృందంలో మహిళా శాస్త్రవేత్తల భాగస్వామ్యం పెరగడం అనేది ఇటీవల సాధించిన విజయాల్లో ఒకటన్నారు.

"ఇటీవల ఏఐ సదస్సులో పాల్గొనేందుకు పారిస్‌కు వెళ్లాను. కృత్రిమ మేధ రంగంలో భారత్ సాధించిన పురోగతిని ప్రపంచం ప్రశంసించింది. తాజాగా తెలంగాణ ఆదిలాబాద్ లోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు తొడసం కైలాష్ గిరిజన భాషలను పరిరక్షించడంలో మాకు సాయం చేశారు. ఏఐ సాధనాలను ఉపయోగించి కొలామి భాషలో పాటను కంపోజ్ చేశారు" అని మోదీ అన్నారు. అంతరిక్షం లేదా ఏఐ అయినా భాగస్వామ్యం పెరుగుతోందని ప్రధాని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి జీవితాల్లో స్ఫూర్తి నింపేందుకు ఒక రోజు తన సోషల్ మీడియా ఖాతాను వారికే అంకితం చేస్తామన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటం, రాజ్యాంగం రూపకల్పనలో మహిళల పాత్ర గురించి ఆయన కొనియాడారు.

# బోరుబావిలో పడ్డ ఐదేళ్ల బాలుడు!

## రాజస్థాన్‌లోని ఝులావర్ జిల్లాలో ఘటన

ఐదేళ్ల అమాయక బాలుడు ప్రహ్లాద్ తన స్నేహితులతో ఆడుకుంటూ 40 అడుగుల లోతున్న బోరుబావిలో పడిపోయాడు. ఈ ఘటన ఆదివారం ఉదయం రాజస్థాన్‌లోని ఝులావర్ జిల్లా డగ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్లా గ్రామంలో జరిగింది. తెరిచి ఉన్న బోరుబావిలో ప్రహ్లాద్ పడిపోగానే, పొలంలో ఉన్న అతడి స్నేహితులు ఉరుకులు పరుగులతో వెళ్లి కుటుంబ సభ్యులకు ఆ సమాచారాన్ని అందించారు.

దీంతో కుటుంబ సభ్యులు బోరుబావి వద్దకు చేరుకొని, అధికారులకు ఈ ప్రమాదం గురించి తెలియజేశారు. డగ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని, బాలుడు ప్రహ్లాద్‌ను బోరుబావి నుంచి బయటకు తీసే రెస్క్యూ ఆపరేషన్‌ను మొదలుపెట్టారు. ఈ ప్రమాదం వివరాలను గంగ్‌ధర్ ఎస్‌డీఎం ఛత్రపాల్ సింగ్ కూడా ధ్రువీకరించారు.

ఈ ఘటనపై ఉన్నతాధికారులకు కూడా సమాచారాన్ని అందించినట్లు వెల్లడించారు. బోరుబావి నుంచి బాలుడిని బయటకు తీయడానికి ప్రస్తుతం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. బాలుడు ప్రహ్లాద్ తండ్రి కాలూ సింగ్ ఒక రైతు. పొలం సమీపంలోని బోరుబావి ఎటువంటి పిట్టగోడ లేకుండా తెరిచి ఉంది. దీంతో దాన్ని గుర్తించలేక బాలుడు పడిపోయాడు.

రాజస్థాన్ రాష్ట్రంలో ఈ తరహా ఘటన జరగడం ఇదే తొలిసారేం కాదు. ఇంతకు ముందు కూడా ఇలాంటి బోరుబావి ప్రమాదాల్లో చాలా మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. తెరిచి ఉన్న బోర్‌వెల్ గుంతలను మూసివేయాలని రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు స్పష్టమైన సూచనలు చేస్తోంది. అయినా ఆ దిశగా రైతుల నుంచి ప్రయత్నమేదీ జరగడం లేదు. ఫలితంగా పలువురు అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది.

# కుంభమేళాకు వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

మరికొన్ని రోజుల్లో మహా కుంభమేళా ముగియనుంది. ఈ క్రమంలో ఇప్పటికే అనేక మంది మేళాకు వెళ్లి తిరిగి వస్తున్నారు. ఈ నేపథ్యంలో వాహనాల్లో వస్తున్న వారికి అనేక చోట్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తున్న ఓ స్కార్పియో వాహనం వేగంగా వచ్చి ఆగి ఉన్న కంటైనర్ ట్రక్కును ఢీ కొట్టింది. దీంతో స్కార్పియోలో ప్రయాణిస్తున్న మహిళతో సహా ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. అదే సమయంలో మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన బీహార్ కైమూర్ జిల్లాలోని కుద్రా పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్బిలి సమీపంలో చోటుచేసుకుంది. NH 19పై ఆగి ఉన్న కంటైనర్ ట్రక్కును ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.



ఘటనా స్థలానికి..

సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులందరినీ చికిత్స కోసం కుద్రా ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అక్కడి నుంచి అందరినీ సదర్ హాస్పిటల్ భభువాకు రిఫర్ చేశారు. మృతుల్లో ఒకరిని నారాయణ్ మండల్ భార్య మీరా దేవి (50)గా గుర్తించారు. ఇది లఖిసరాయ్ జిల్లా ఎటాహ్ గ్రామానికి చెందినది. మృతుల్లో మరో ఇద్దరిని ఇంకా గుర్తించలేదు.

గాయపడిన వారిలో ధన్‌బాద్‌లోని సిక్రీ గ్రామానికి చెందిన సుభాష్ కుమార్ భార్య సుస్థి దేవి (55), స్కార్పియో డ్రైవర్ జముయి నివాసి మహ్మద్ కౌశల్ (52), ధన్‌బాద్‌లోని సిక్రీ గ్రామానికి చెందిన రంజిత్ పాశ్వాన్ భార్య సుధాదేవి (35), నారాయణ్‌సరా గ్రామానికి చెందిన నారాయణ్‌సారి గ్రామానికి చెందిన కుమార్తె సోని కుమారి (22) ఉన్నారు. ఈ ఘటన అనంతరం పోలీసులు మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

అధికారుల సూచన..

ఆదివారం ఉదయం ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటన నేపథ్యంలో ఆ ప్రాంతంలో పెద్ద శబ్దం రావడంతో స్థానికులు భయాందోళ చెందారు. మరోవైపు ఈ ప్రమాదం ఎలా జరిగిందని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రైవర్ నిద్రమత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదం జరిగిందా లేదా అతి వేగం కారణంగా యాక్సిడెంట్ అయ్యిందా అనే కోణంలో కూడా విచారణ జరుపుతున్నారు.

ఈ ప్రమాదం నేపథ్యంలో కుంభమేళా నుంచి వాహనాల్లో తిరిగి వచ్చే భక్తులు జాగ్రత్తగా రావాలని అధికారులు సూచిస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి, ఆయా ప్రాంతాలలో పరిమితికి మించి వేగంగా రాకూడదని అంటున్నారు. గతంలో కూడా కుంభమేళా నుంచి వచ్చే క్రమంలో మధ్యప్రదేశ్ సహా పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగాయి.

# ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఆతిశీ



ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి ఆతిశీని ఆప్ ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నిర్వహించిన పార్టీ శాసనసభాపక్ష భేటీలో ఈ ప్రక్రియ నిర్వహించారు. ఎమ్మెల్యే సంజీవ్ ఝా ఆమె పేరును ప్రతిపాదించగా.. మిగతావారంతా మద్దతు పలికారు. ఢిల్లీలో ప్రతిపక్ష నేతగా ఒక మహిళ ఎన్నికకావడం ఇదే మొదటిసారి.

ఆప్ శాసనసభాపక్ష భేటీకి పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రివాల్ తోపాటు ఇటీవల ఎన్నికైన 22 మంది ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి ఆతిశీ గెలుపొందిన విషయం తెలిసిందే. తనపై విశ్వాసం ఉంచి, ప్రతిపక్ష నేతగా ఎన్నుకున్నందుకు కేజీవాల్ తోపాటు పార్టీ నేతలకు ఆతిశీ కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీలో ప్రజల తరపున బలమైన గొంతుకను వినిపిస్తామని, ఇచ్చిన హామీలు నెరవేర్చేలా భాజపా సర్కారుపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు.

ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పాలనకు తెరదించుతూ.. 26 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భాజపా అధికారంలోకి వచ్చింది. రేఖాగుప్తా నూతన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 24 నుంచి దిల్లీ అసెంబ్లీ తొలి సెషన్ ప్రారంభం కానుంది. మూడు రోజులపాటు నిర్వహించనున్న ఈ సమావేశాల్లో.. గత ఆప్ ప్రభుత్వ పనితీరుపై పెండింగ్‌లో ఉన్న కాగ్ నివేదికలను ప్రవేశపెడతామని అధికార భాజపా ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది.

# కేజ్రీవాల్ సమక్షంలో.. ఆప్‌లో చేరిన నటి సోనియా మాన్



పంజాబీ నటి సోనియా మాన్ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో చేరింది. కీర్తి కిసాన్ యూనియన్ నేత బల్దేవ్ సింగ్ కుమార్తె అయిన ఆమె ఆదివారం ఆమ్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం స్వీకరించింది. ఆప్ పంజాబ్ విభాగం ఈ విషయాన్ని ఎక్స్‌లో పేర్కొంది. 'కీర్తి కిసాన్ యూనియన్ నాయకుడు ఎస్ బల్దేవ్ సింగ్ కుమార్తె, పంజాబీ నటి సోనియా మాన్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఆప్‌లో చేరారు. ఆమ్ ఆద్మీ పార్టీ కుటుంబంలోకి ఆమెకు స్వాగతం' అని పోస్ట్ చేసింది.

కాగా, పంజాబీతోపాటు, హిందీ, మరాఠీ, మలయాళం, తెలుగుతో సహా పలు భాషా చిత్రాల్లో సోనియా మాన్ నటించింది. ఆమె తొలి చిత్రం 'హైడ్ అండ్ సీక్'. 2014లో 'కహైన్ హై మేరా ప్యార్' సినిమాతో హిందీలో తెరంగ్రేటం చేసింది. 2020లో హ్యాపీ హార్డీ, హీర్ చిత్రాల్లో నటించింది.

మరోవైపు 2018లో హత్యకు గురైన పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలాతో సహా ప్రసిద్ధ సింగర్స్‌తో కలిసి సోనియా మాన్ పని చేసింది. కిసాన్ యూనియన్ నేత అయిన ఆమె తండ్రి బల్దేవ్ సింగ్‌ను 1980లో ఖలిస్తానీ ఉగ్రవాదులు కాల్చి చంపారు.

# కుటుంబ నియంత్రణతో లోక్‌సభ సీట్లు తగ్గే అవకాశం

*- తమిళనాడు సీఎం స్టాలిన్ ఆందోళన*

తమిళనాడులో కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నందున పార్లమెంటరీ సీట్లు తగ్గే అవకాశం ఉందని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేశారు. కొలతూర్‌లో పార్టీ సీనియర్ కార్యకర్త పెళ్లి కార్యక్రమంలో సీఎం ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కుటుంబ నియంత్రణ విధానాన్ని సక్రమంగా పాటిస్తున్నందున నియోజకవర్గ పునర్విభజనలో పార్లమెంటరీ సీట్లు తగ్గే పరిస్థితి ఏర్పడిందన్నారు.

తమిళనాడులో 39 పార్లమెంటరీ నియోజకవర్గాలుండగా, నియోజకవర్గాల పునర్విభజన పేరుతో సీట్లు తగ్గడాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

మరింత మంది పిల్లల్ని కనండి

నియోజవర్గాల పునర్విభజన ప్రక్రియపై గత ఏడాది అక్టోబర్‌లో స్టాలిన్ మాట్లాడుతూ, ఎక్కువ మంది పిల్లల్ని కనాలను రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ఈరోజుల్లో 16 రకాల సంపద కలగాలని మనం ఎవర్నీ ఆశీర్వదించనక్కరలేదు. చిన్నకుటుంబంతో బతకమని అనందంగా జీవించమని మాత్రమే ఆశీర్వదిస్తున్నాం. అయితే పార్లమెంటరీ సీట్లు తగ్గే పరిస్థితి తలెత్తినప్పుడు మనకు చిన్న కుటుంబాలు ఎందుకని ఆలోచించాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. 2023లోనూ డీలిమిటేషన్ ప్రక్రియను 'రాబోయే విపత్తు'గా స్టాలిన్ పేర్కొన్నారు. ఇందువల్ల పార్లమెంటలో తమ ప్రాతినిధ్య తగ్గుతుందనే భయం దక్షిణాది రాష్ట్రాల్లో ఉందని, ఆ భయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలగించాలని కోరారు. జనాభా వృద్ధిని నియంత్రించాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలను హుందాగా అనుసరిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు డీలిమిటేషన్ కారణంగా శిక్షకు గురికావడం అన్యాయమని అన్నారు.



జనాభా ఆధారంగా ఎంపీల సంఖ్య పెంచడం, దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గించడమనే రాజకీయ కుట్రను మనం ఓడించాలి. రాజకీయ చైతన్యం కలిగిన తమిళనాడు ఈ వైపరీత్యాన్ని మొగ్గలోనే తుంచివేయాలి. జనాభా ప్రాతిపదికగా డీలిమిటేషన్ ప్రక్రియతో ఎంపీల ప్రాతినిధ్యం తగ్గకుండా దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తమిళనాడుకు ప్రధాని భరోసా ఇవ్వాలి" అని స్టాలిన్ డిమాండ్ చేశారు.

# భారత్ పోలింగ్ శాతం పెంచేందుకు అమెరికా నిధులెందుకు?

భారత్‌లో ఎవరినో గెలిపించడానికి గత అధ్యక్షుడు జో బైడెన్ రూ.182 కోట్ల నిధులను కేటాయించారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. తాజాగా ఈ విషయంపై మరో సారి ఆయన మాట్లాడుతూ.. యునైటెడ్ స్టేట్స్ ఏజెన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్మెంట్ సంస్థను అవకాశంగా తీసుకొని భారత్ ప్రయోజనం పొందుతోందని ఆరోపించారు.

ఎన్నికలలో పోలింగ్ శాతం పెంచడానికి సహాయంగా భారతదేశానికి అమెరికా ప్రభుత్వం రూ.182కోట్లు ఇచ్చిందని ట్రంప్ ఆరోపించారు. ప్రపంచంలో అధిక సుంకాలు విధించే దేశాల్లో ఒకటైన భారత్ వద్ద చాలా డబ్బు ఉందని, ఆ దేశానికి తామెందుకు నిధులు ఇవ్వాలని ప్రశ్నించారు. భారత ఎన్నికల్లో ఓటు వేసేవారి సంఖ్యను పెంచేందుకు అమెరికా ఇస్తున్న 21 మిలియన్ డాలర్ల నిధులను రద్దు చేస్తూ ఎలాన్ మస్క్ సారథ్యంలోని డోజ్ తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించారు.

2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈ నిధులను వినియోగించి ఉండొచ్చని ట్రంప్ పలుమార్లు పేర్కొన్నారు. అయితే, తమ దేశంలో ఓటర్ల శాతాన్ని పెంచాల్సిన అవసరం కూడా ఉంది కాబట్టి ఈ నిధులను ఆపివేసినట్లు వివరించారు.అమెరికా చేస్తున్న ఆరోపణలపై భారత ప్రభుత్వం స్పందిస్తూ..

### మరోసారి ట్రంప్ వ్యాఖ్యలు

ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు యూఎస్‌ఎయిడ్ ప్రయత్నించిందనే వార్తలు తీవ్ర కలవరపాటుకు గురిచేస్తున్నాయని పేర్కొంది.

**నిజాలు బయటకు వస్తాయి..**

భారత ఎన్నికల్లో విదేశీ జోక్యానికి సంబంధించి ట్రంప్ ప్రభుత్వం చేసిన ప్రకటనలను ప్రభుత్వం పరిశీలిస్తోందని విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. పూర్తి సమాచారం వచ్చిన తర్వాతే దీనిపై మరిన్ని వివరాలు వెల్లడిస్తామని.. అసలు వాస్తవాలు తప్పకుండా వెలుగులోకి వస్తాయని తెలిపారు. యుఎస్ఎయిడ్ అనేది ఓ మంచి ఉద్దేశంతో ప్రపంచ దేశాలకు సాయం చేయడానికి రూపొందించిన విభాగమని పేర్కొన్నారు. అయినప్పటికీ దాని ద్వారా నిధులు దుర్వినియోగం అయ్యాయని అమెరికా అధ్యక్షుడు ఆరోపించడం ఆలోచించదగ్గ విషయమని అన్నారు.

కాగా ఈ విషయంలో దేశంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. 2024 ఎన్నికల్లో విదేశీ శక్తులు పని చేస్తున్నాయని అప్పట్లో ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు తాజాగా ట్రంప్ వ్యాఖ్యలతో నిజమని తేలిందని భాజపా పేర్కొంది. అమెరికా అధ్యక్షుడి



వ్యాఖ్యలు అర్థం లేని ఆరోపణలేనని కాంగ్రెస్ స్పష్టం చేసింది. యూఎస్ ఎయిడ్ ద్వారా దశాబ్దాలుగా భారత్‌లోని ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలకు అందిన సాయంపై కేంద్రం శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేసింది.

## లిబరల్స్ మాపై బురద జల్లుతున్నారు

***ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఎద్దేవా***



ప్రపంచవ్యాప్తంగా ఉన్న లిబరల్స్ కపటత్వంతో వ్యవహరిస్తున్నారని ఇటలీ ప్రధాని జార్జియా మెలోని విమర్శించారు. ట్రంప్ విజయంతో భయాందోళనలకు గురవుతున్నారని ఎద్దేవా చేశారు. వాషింగ్టన్ డీసీలో కన్జర్వేటివ్ పొలిటికల్ యాక్షన్ కాన్ఫరెన్స్ (సిపిఎసి)ను ఉద్దేశించి వర్చువల్‌గా మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌లను ప్రశంసించారు. తనను, భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్లు సంప్రదాయవాద నాయకులుగా పేర్కొంటూ.. తమ ఎదుగుదలను చూసి ఉదారవాదులు తట్టుకోలేకపోతున్నారన్నారు.

90వ దశకంలో బిల్ క్లింటన్, టోనీ బ్లెయిర్ మొదలైనవారు గ్లోబల్ లెఫ్టిస్ట్ నెట్వర్క్ ను సృష్టించినప్పుడు వారిని రాజనీతిజ్ఞులుగా పరిగణించిన లిబరల్స్ ప్రస్తుతం తమను (మోదీ, మెలోని, ట్రంప్) ప్రజాస్వామ్యానికి ముప్పుగా పేర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధంగా ఉదారవాదులు తమపై ఎంత బురదజల్లినా ప్రజలు వారి అబద్ధాలను నమ్మటంలేదని.. తమనే గెలిపిస్తున్నారని అన్నారు. ట్రంప్ అమెరికా అభివృద్ధి విషయంలో స్థిరంగా ఉన్నారని.. బయట నుంచి ఎన్ని ఒత్తిళ్లు వచ్చినప్పటికీ ప్రపంచ దేశాల సంప్రదాయవాదులతో కలిసి ముందుకు వెళ్తున్నారని ప్రశంసించారు. ఈ సదస్సులో పాల్గొనాలని మెలోనీ నిర్ణయించడం ఇటలీలో సంచలనం సృష్టించింది. ఆమె దీనికి దూరంగా ఉండాలని ఆ దేశ ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేశారు.

## నస్రల్లా అంత్యక్రియలకు పోటెత్తిన ప్రజలు..

**నింగిలో ఇజ్రాయెల్ యుద్ధవిమానాల చక్కర్లు**

లెబనాన్ 'హెజ్ బొల్లా' మాజీ అధినేత హసన్ నస్రల్లా (64) అంత్యక్రియలకు ఆయన మద్దతుదారులు, ప్రజలు పోటెత్తారు. గతేడాది సెప్టెంబరులో ఇజ్రాయెల్ చేపట్టిన దాడుల్లో ఆయన మృతి చెందిన విషయం తెలిసిందే. ఇది జరిగిన దాదాపు ఐదు నెలలకు లెబనాన్ రాజధాని బీరూట్‌లో ఆయన అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. నస్రల్లా బంధువు, హెజ్‌బొల్లా వారసుడిగా భావించిన హషీమ్ సఫీద్దీన్కూ తుదివీడ్కోలు పలకనున్నారు. ఇరువురికి నివాళులు అర్పించేందుకు వచ్చిన వేలాది మందితో బీరుట్లోని స్టేడియం కిక్కిరిసిపోయింది. మరోవైపు.. బీరూట్ గగనతలంలో ఇజ్రాయెల్ యుద్ధవిమానాలు చక్కర్లు కొడుతున్నాయి.

గతేడాది సెప్టెంబరులో బీరుట్ దాహియా ప్రాంతంలోని హెజ్ బొల్లా కేంద్ర కార్యాలయంపై ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లోనే నస్రల్లాతో పాటు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ దళానికి చెందిన డిప్యూటీ కమాండర్ జనరల్ అబ్బాస్ నీలోఫరసన్ తదితరులు ప్రాణాలు కోల్పోయారు. కొన్ని రోజులకు మరో దాడిలో సఫీద్దీన్ సైతం మృతి చెందారు. అప్పట్లో ఇద్దరిని తాత్కాలికంగా రహస్య ప్రదేశాల్లో ఖననం చేశారు. వారికి అధికారిక అంత్యక్రియలు నిర్వహిస్తామంటూ ఇటీవల హెజ్ బొల్లా ప్రకటించింది. ఈ క్రమంలోనే బీరూట్లో నస్రల్లాను, సఫీద్దీన్ ను దక్షిణ లెబనాన్లోని ఆయన స్వస్థలంలో ఖననం చేసేందుకు ఏర్పాట్లు చేసింది. ప్రజల సందర్శనార్థం ఆదివారం వారి శవపేటికలను బీరూట్లోని స్టేడియానికి తరలించింది.

ఈ కార్యక్రమానికి 65 దేశాల నుంచి 800 మంది ప్రముఖులు విచ్చేసినట్లు హెజ్ బొల్లా వర్గాలు తెలిపాయి. ఇరాన్ నుంచి పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘెర్ ఖాలిబఫ్, విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాఘ్చి హాజరయ్యారు. అంత్యక్రియల సమయంలో బీరూట్ గగనతలంపై తమ యుద్ధవిమానాలు చక్కర్లు కొడుతుండటంపై ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రి కాట్జ్ స్పందించారు. తమ దేశం జోలికొస్తే ఎవరికైనా ఇదే పరిస్థితి ఎదురవుతుందనే సందేశాన్ని చాటుతున్నట్లు తెలిపారు. అంతకుముందు దక్షిణ, తూర్పు లెబనాన్లోని ఆయుధ నిల్వల స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేపట్టినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.

## అమెరికా ప్రభుత్వ ఉద్యోగులకు మస్క్ షాక్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండో దఫా పాలనలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలకంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించే విషయంలో దూకుడుగా వ్యవహరిస్తున్న మస్క్ తాజాగా అక్కడి ప్రభుత్వ ఉద్యోగులకు మరో షాక్ ఇచ్చారు. ఫెడరల్ ఉద్యోగులకు యూఎస్ ఆఫీస్ ఆఫ్ పర్సనల్ మేనేజ్మెంట్ నుంచి ఓ మెయిల్ పంపారు. అందులో ఉద్యోగులందరూ గతవారం ప్రభుత్వం కోసం తాము ఏం పని చేశారో వివరించాలని అలా చేయలేని పక్షంలో వారు తమ పదవులకు రాజీనామా ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ మెయిల్‌కు సోమవారం రాత్రి 11:59 గంటల్లోపు.. 5 వాక్యాల్లో ఉద్యోగులు ప్రత్యుత్తరం ఇవ్వాలని ఆదేశించారు.

యూఎస్‌కు చెందిన అతి పెద్ద ఉద్యోగ సంఘం అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ జాతీయ అధ్యక్షుడు ఎవెరెట్ కెల్లీ దీనిపై స్పందిస్తూ.. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు ఫెడరల్ ఉద్యోగుల పట్ల, దేశ ప్రజలకు అందించే క్లిష్టమైన సేవల పట్ల ఆయనకు ఉన్న అయిష్టతను సూచిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం చట్టవిరుద్ధమైన తొలగింపులకు పాల్పడితే వాటిని సవాలు చేస్తామని పేర్కొన్నారు. తన జీవితంలో ఒక్కసారి కూడా నిజాయితీగా ప్రజా సేవ చేయని ప్రపంచ కుబేరుడు మస్క్ తో తమ ఉద్యోగులకు విధుల గురించి చెప్పించడం అగౌరవపరచడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు వచ్చిన మెయిల్‌కు ప్రతిస్పందించకూడదని.. ఉద్యోగ సంఘాలు నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ డోజ్ విభాగానికి ప్రత్యేక అధికారాలిస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇకపై ఫెడరల్ ఏజెన్సీలు డోజ్ సహకారం, సంప్రదింపుల తర్వాతే ఉద్యోగుల తొలగింపు, నియామకాలపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఏజెన్సీ ఉద్యోగుల తగ్గింపునకు ప్రణాళికలు చేపట్టాలని, అవసరమైన మేరకు మాత్రమే నియామకాలు చేపట్టాలని అందులో పేర్కొన్నారు. అనంతరం మస్క్ పాటు మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డోజ్ పనితీరును అధ్యక్షుడు ప్రశంసించారు. దావాలను పట్టించుకోకుండా ముందుకుతీసుకెళ్లాలని టెస్లా సీఈఓకు సూచించారు.

# ఉక్రెయిన్‌పై భారీ స్థాయిలో విరుచుకుపడ్డ రష్యా

**- 267 డ్రోన్లతో భీకర దాడి**



ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రకు సోమవారానికి సరిగ్గా మూడేళ్లు. ఈ క్రమంలోనే ఉక్రెయిన్ వ్యాప్తంగా పుతిన్ సేనలు మరోసారి భీకర దాడులకు పాల్పడ్డాయి. శత్రుదేశం ఏకంగా 267 డ్రోన్లు ప్రయోగించినట్లు కీవ్ ఆరోపించింది. యుద్ధం మొదలు ఒకేసారి ఈస్థాయిలో డ్రోన్లతో దాడులకు పాల్పడటం ఇదే మొదటిసారని ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ కమాండ్ ప్రతినిధి యూరీ ఇగ్నాత్ తెలిపారు. అయితే, వాటిలో సగానికిపైగా కూల్చేసినట్లు చెప్పారు. ప్రాణనష్టం తదితర వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

గత వారం వ్యవధిలో దాదాపు 1150 డ్రోన్లు, 1400కు పైగా గైడెడ్ ఏరియల్ బాంబులు, 35 క్షిపణులను ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆరోపించారు. రష్యా రక్షణశాఖ సైతం తమ దేశంలోకి కీవ్ సేనలు 20 డ్రోన్లను ప్రయోగించిందని, వాటిని నాశనం చేసినట్లు తెలిపింది. మరోవైపు.. 'డిఫెండర్ ఆఫ్ ది ఫాదర్‌ల్యాండ్ డే' పురస్కరించుకుని రష్యా అధినేత పుతిన్.. సైనికుల త్యాగాలను స్మరించుకున్నారు. యుద్ధంలో పోరాడిన సిబ్బందికి పతకాలను ప్రదానం చేశారు.

2022 ఫిబ్రవరి 24న 'ప్రత్యేక మిలిటరీ ఆపరేషన్' పేరుతో రష్యా యుద్ధాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. నాటో విస్తరణను నిలువరించే ప్రయత్నం, డాన్బాస్ విమోచనం, నాజీయిజం నిర్మూలన వంటివి తమ లక్ష్యాలుగా పుతిన్ ప్రకటించారు. మొదట్లో మాస్కో సేనలు దూకుడు కనబర్చినా.. అనంతరం పాశ్చాత్య దేశాల ఆయుధ సాయంతో కీవ్ సైతం దీటుగా స్పందించింది. మూడేళ్లలో ఇరువైపులా లక్షలాదిమంది సైనికులు మరణించారు/గాయపడ్డారు. కోట్ల డాలర్ల మేర ఆస్తినష్టం వాటిల్లింది. అయితే, ఇటీవల అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ పునరాగమనంతో యుద్ధం ముగింపు దిశగా ప్రయత్నాలు మొదలైనట్లు తెలుస్తోంది.

**పోప్ శాంతిసందేశం..**

తీవ్ర అనారోగ్య సమస్యలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పోప్



ఫ్రాన్సిస్.. ఉక్రెయిన్ యుద్ధానికి మూడేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో శాంతి సందేశాన్ని విడుదల చేశారు. ఈ యుద్ధం ప్రారంభాన్ని.. మానవాళికి బాధాకరమైన సందర్భంగా పేర్కొన్నారు. "ఉక్రెయిన్ ప్రజలకు సంఘీభావాన్ని పునరుద్ఘాటిస్తున్నాను. యుద్ధాల్లో ప్రాణాలు కోల్పోయినవారిని మనం గుర్తుంచుకోవాలి. పాలస్తీనా, ఇజ్రాయెల్, మధ్యప్రాచ్యం, మయన్మార్, సూడాన్ వంటి ప్రాంతాల్లో శాంతి కోసం ప్రార్థించండి" అని పోప్ పిలుపునిచ్చారు.

# విరాట్ కోహ్లీ శతకం..

- పాక్‌పై టీమిండియా ఘన విజయం!
- ఛాంపియన్స్ ట్రోఫీ సెమీస్‌కు చేరినట్లే
- పాకిస్థాన్ సెమీస్ ఆశలు గల్లంతే?
- వన్డేల్లో కోహ్లికి 51వ సెంచరీ




ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా జోరు కొనసాగుతోంది. గ్రూప్-ఏలో భాగంగా దాయాది పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన హై ఓల్టేజ్ మ్యాచ్‌లో టీమిండియా 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. బంతితో కుల్దీప్ యాదవ్, హార్దిక్ పాండ్యా సత్తా చాటగా.. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ శతక్కొట్టాడు. దాంతో హైఓల్టేజ్ మ్యాచ్ కాస్త ఏక పక్షంగా మారింది. ఈ గెలుపుతో గ్రూప్-ఏ నుంచి టీమిండియా సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. మరోవైపు పాకిస్థాన్ సెమీస్ రేసు నుంచి తప్పుకున్నట్లే.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49.4 ఓవర్లలో 241 పరుగులకు ఆలవుట్ అయింది. సౌద్ షకీల్(76 బంతుల్లో 5 ఫోర్లతో 62) హాఫ్ సెంచరీతో రాణించగా.. మహమ్మద్ రిజ్వాన్(77 బంతుల్లో 3 ఫోర్లతో 46), కుష్దిల్ షా(39 బంతుల్లో 2 సిక్స్‌లతో 38) కీలక ఇన్నింగ్స్ ఆడారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్(3/40) మూడు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా తలో వికెట్ తీసారు. హార్దిక్ పాండ్యా(2/31)కు రెండు వికెట్లు దక్కాయి.

**శతక్కొట్టిన కోహ్లీ..**

అనంతరం లక్ష్యచేధనకు దిగిన భారత్ 42.3 ఓవర్లలో 4 వికెట్లకు 244 పరుగులు చేసి గెలుపొందింది. విరాట్ కోహ్లీ(111 బంతుల్లో 7 ఫోర్లతో 100 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. శ్రేయస్ అయ్యర్(67 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 56) హాఫ్ సెంచరీతో రాణించాడు. శుభ్‌మన్ గిల్(52 బంతుల్లో 7 ఫోర్లతో 46) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ షా అఫ్రిది(2/74) రెండు వికెట్లు తీయగా.. అబ్రర్ అహ్మద్, కుష్దిల్ షా తలో వికెట్ పడగొట్టారు.

**రోహిత్ దూకుడు..**

242 పరుగుల సాధారణ లక్ష్య ఛేదనకు దిగిన భారత్‌కు ఆశించిన శుభారంభం దక్కలేదు. కానీ కెప్టెన్ రోహిత్ శర్మ దూకుడుగా ఇన్నింగ్స్‌ను ఆరంభించడం భారత్‌కు కలిసొచ్చింది. బ్యాటింగ్‌కు కష్టంగా ఉన్న వికెట్‌పై హిట్ మ్యాన్ ఆరంభం నుంచే తనదైన శైలిలో చెలరేగాడు. క్రీజులో కాసేపే ఉన్నా.. ఓ భారీ సిక్సర్‌తో పాటు మూడు బౌండరీలు బాది భారత ఇన్నింగ్స్‌ను ఘనంగా ప్రారంభించాడు. పుల్ షాట్‌తో అతను కొట్టిన భారీ సిక్సర్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. దూకుడుగా ఆడుతున్న రోహిత్ శర్మ(15 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20)ను షాహిన్ షా అఫ్రిది స్టన్నింగ్ యార్కర్‌తో క్లీన్ బౌల్డ్ చేశాడు.

**శుభ్‌మన్ గిల్ బాదుడు..**

రోహిత అవుటైన తరువాత క్రీజులోకి విరాట్ కోహ్లీ రాగా.. శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడి ఒత్తిడిని తగ్గించాడు. మరోవైపు విరాట్ కోహ్లీ తనదైన సింగిల్స్, క్విక్ డబుల్స్‌తో స్ట్రైక్ రొటేట్ చేశాడు. హ్యారీస్ రౌఫ్ బౌలింగ్‌లో ట్రేడ్ మార్క్ బౌండరీలతో కోహ్లీ అంతర్జాతీయ వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఇక హాఫ్ సెంచరీకి చేరువైన శుభ్‌మన్ గిల్‌ను అబ్రర్ అహ్మద్ స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 69 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

**కోహ్లీ శతకం..**

తరువాత బ్యాటింగ్‌కు వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి కోహ్లీ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఆరంభంలో ఆచితూచి ఆడిన ఈ జోడీ ఆ తర్వాత బౌండరీలతో విరుచుకుపడింది. ఈ క్రమంలో కోహ్లీ 62 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆరంభంలో తీవ్రంగా తడబడ్డ శ్రేయస్ అయ్యర్ ఆ తర్వాత స్విచ్ హిట్, స్వీప్, రివర్స్ స్వీప్‌లతో ఎదురుదాడికి దిగాడు. ఈ క్రమంలో అతను 63 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే ఇమామ్ ఉల్ హక్ స్టన్నింగ్ క్యాచ్‌తో అతను వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 114 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

తరువాత క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా.. రెండు బౌండరీలు బాది కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్ సింగిల్స్ తీస్తూ విరాట్ కోహ్లీ సెంచరీకి సాహకరించాడు. చివరికి బౌండరీతో కోహ్లీ శతకంతో పాటు టీమిండియా విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. వన్డేల్లో విరాట్ కోహ్లీకి ఇది 51వ శతకం కాగా.. ఓవరాల్‌గా 82వ అంతర్జాతీయ శతకం.

**అత్యంత వేగంగా 14 వేల క్లబ్‌లో విరాట్ కోహ్లీ..**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యంత వేగంగా 14 వేల పరుగుల మైలురాయి అందుకున్న తొలి బ్యాటర్‌గా నిలిచాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భాగంగా పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ ఈ ఫీట్ సాధించాడు. హ్యారిస్ రౌఫ్ వేసిన 13వ ఓవర్ రెండో బంతిని కోహ్లీ తన ట్రేడ్ మార్క్ కవర్ డ్రై షాట్‌తో బౌండరీ బాది ఈ మైలురాయిని అందుకున్నాడు. ఈ క్రమంలో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డ్‌ను కోహ్లీ అధిగమించాడు.

సచిన్ టెండూల్కర్ 350 ఇన్నింగ్స్‌ల్లో 14వేల పరుగుల మైలురాయి అందుకుంటే కోహ్లీ 287 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించాడు. శ్రీలంక బ్యాటర్ కుమార సంగక్కర 378 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయిని అందుకున్నాడు. విరాట్ కోహ్లీ 13000 పరుగుల నుంచి 14వేల పరుగులు ఫీట్ సాధించేందుకు కేవలం 10 ఇన్నింగ్స్‌లు మాత్రమే తీసుకున్నాడు. 2023 సెప్టెంబర్‌లో ఆసియా కప్‌లో భాగంగా పాకిస్థాన్‌తో కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్‌లోనే కోహ్లీ 13 వేల పరుగుల మైలురాయి అందుకోవటం విశేషం. మళ్లీ అదే జట్టుపై కోహ్లి 14వేల పరుగుల క్లబ్‌లో చేరాడు. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. సచిన్ టెండూల్కర్(18426) టాప్‌లో ఉండగా.. కుమార సంగక్కర(14234), విరాట్ కోహ్లీ(14007) తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

**అత్యధిక క్యాచ్‌లు..**

అంతర్జాతీయ వన్డేల్లో భారత్ తరఫున అత్యధిక క్యాచ్‌లు పట్టిన క్రికెటర్‌గానూ కోహ్లీ నిలిచాడు. ఇప్పటివరకు వన్డేల్లో విరాట్ కోహ్లీ 157 క్యాచ్‌లు పట్టాడు. ఈ క్రమంలో మహ్మద్ అజారుద్దీన్(156) రికార్డును కోహ్లీ అధిగమించాడు. ఓవరాల్‌గా వన్డేల్లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన మూడో క్రికెటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. తొలి స్థానంలో శ్రీలంక మాజీ క్రికెటర్ మహేల జయవర్ధనే(218) ఉండగా.. రెండో స్థానంలో ఆస్ట్రేలియా ఆటగాడు రికీ పాంటింగ్ (160) ఉన్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక క్యాచ్‌లు పట్టిన టాప్-5 ఆటగాళ్లలో భారత్ నుంచి విరాట్ కోహ్లీ ఒక్కడే ఉండటం విశేషం.




# చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ




టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యంత వేగంగా 9 వేల పరుగులు చేసిన ఓపెనర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను హిట్ మ్యాన్ అధిగమించాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా పాకిస్థాన్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ 15 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 20 పరుగులు చేసి వెనుదిరిగాడు. కెరీర్ ఆరంభంలో మిడిలార్డర్‌లో ఆడిన రోహిత్.. ధోనీ సారథ్యంలో ఓపెనర్‌గా ప్రమోట్ అయ్యాడు. అప్పటి నుంచి వెనుదిరిగి చూసుకోలేదు. వన్డేల్లో అత్యధిక వ్యక్తిగత స్కోర్ నమోదు చేయడంతో పాటు మూడు డబుల్ సెంచరీలు సాధించాడు. తాజా మ్యాచ్‌లో అతను ఓపెనర్‌గా 9 వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. 181 ఇన్నింగ్స్‌ల్లోనే రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. సచిన్ టెండూల్కర్ 197 ఇన్నింగ్స్‌ల్లో ఓపెనర్‌గా 9 వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. అంతర్జాతీయ వన్డేల్లో 9వేలకు పైగా పరుగులు చేసిన ఆరో ఓపెనర్‌గా రోహిత్ శర్మ నిలిచాడు.

అత్యధిక పరుగులు చేసిన వన్డే ఓపెనర్ల జాబితాలో సచిన్ టెండూల్కర్ 15,310 రన్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. సనత్ జయసూర్య(12740), క్రిస్ గేల్(10179), ఆడమ్ గిల్‌క్రిస్ట్(9200), సౌరవ్ గంగూలీ(9146)లు రోహిత్ కంటే ముందు ఉన్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన గత మ్యాచ్‌లోనే రోహిత్ శర్మ వన్డేల్లో మొత్తమ్మీద 11 వేల పరుగుల మైలురాయి అందుకున్న విషయం తెలిసిందే. విరాట్ కోహ్లీ తర్వాత అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించిన బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు.

అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా కొనసాగుతున్న రోహిత్ శర్మ.. వన్డేల్లో ఈ ఫీట్ సాధించేందుకు 14 సిక్సర్ల దూరంలో ఉన్నాడు. ఈ జాబితాలో షాహిద్ అఫ్రిది 351 సిక్స్‌లతో టాప్‌లో ఉండగా.. రోహిత్ 338 సిక్స్‌లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు.

## బ్లో అప్



ప్రగ్యా జైస్వాల్

# దుబాయ్‌లో మెగాస్టార్ !



భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కోసం క్రికెట్ ప్రేమికులు ఎంతగానో ఎదురుచూశారు. మొత్తానికి మ్యాచ్ అయితే ఘనంగా ప్రారంభమైంది. ఐతే, ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌ను సామాన్య క్రికెట్ అభిమానులే కాకుండా, మెగాస్టార్ చిరంజీవి ఆసక్తిగా వీక్షించడానికి నేరుగా స్టేడియానికి వెళ్లారు. దుబాయ్ స్టేడియంలో మ్యాచ్‌ను ఆస్వాదిస్తున్న చిరంజీవి దృశ్యాలు టీవీ స్క్రీన్‌పై పలుసార్లు కనిపించడం ఫ్యాన్స్ ను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మెగాస్టార్ అక్కడున్న వారితో ఫోటోకి ఫోజు ఇస్తూ థమ్స్ అప్ సింబల్ చూపించి నవ్వుతూ ఫోటో దిగారు. పైగా పెవిలియన్‌లో కూర్చొని మ్యాచ్‌ను ఆసక్తిగా వీక్షిస్తున్న చిరంజీవి పిక్స్ కూడా నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

మొత్తానికి ఈ మ్యాచ్ తో మెగాస్టార్ చిరంజీవి కూడా క్రికెట్ ఫ్యాన్ అని తెలిసింది. పైగా ఇండియా వర్సెస్ పాకిస్తాన్ ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్ చూసేందుకు ఆయన దుబాయ్ వెళ్లడం, స్టార్ స్పోర్ట్స్ తెలుగు అఫీషియల్ సోషల్ మీడియా అకౌంట్ లో చిరు మ్యాచ్ ను చూస్తున్న ఫోటోని పోస్ట్ చేయడంతో ఈ పిక్ వైరల్ అయింది. అన్నట్టు చిరు పక్కన యంగ్ క్రికెటర్ అభిషేక్ శర్మ కూడా కూర్చుని కాసేపు మ్యాచ్ ని చూడటం ఆకట్టుకుంది. కాగా, టాస్ గెలిచిన పాకిస్తాన్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. స్లో పిచ్‌పై పాకిస్తాన్ బ్యాటర్లు చాలా నెమ్మదిగా ఆడుతున్నారు.

# వైరల్‌గా శివంగి డైలాగ్స్



తెలుగమ్మాయి ఆనంది తెలుగు, తమిళ్‌లో మూవీస్‌తో ఆడియెన్స్‌ను మెప్పిస్తుంది. ఇప్పుడు ఆనంది, వరలక్ష్మి శరత్ కుమార్ ముఖ్య పాత్రల్లో తెరకెక్కిన 'శివంగి' చిత్రం త్వరలో మన ముందుకు రాబోతుంది. ఫస్ట్ కాపీ మూవీస్ పతాకం పై నరేష్ బాబు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి దేవరాజ్ భరణి ధరణ్ దర్శకత్వం వహించారు. జాన్ విజయ్, డాక్టర్ కోయ కిషోర్ ఈ మూవీలో కీలక పాత్రల్లో నటించారు.

ఇటీవల ఈ మూవీ నుంచి ఆనంది పాత్రకి సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ని విడుదల చేశారు. తాజాగా, శివంగి టీజర్ రిలీజ్ చేశారు. టీజర్ చూస్తుంటే.. ఇంతక ముందు వచ్చిన కథ లాగా అయితే లేదు. కొత్తగా తీసినట్టు తెలుస్తోంది. ఓ భార్య పాత్రలో ఆనందికి వచ్చిన కష్టాలేంటి? అలా కష్టాలు ఎదురైనప్పుడు ఏం చేసిందనేది. కథ. వరలక్ష్మి శరత్ కుమార్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించి తన నటనతో అందర్ని ఆకట్టుకుంది. మీరు కూడా శివంగి టీజర్ చూసేయండి..

ఈ టీజర్‌లో డైలాగ్స్ బాంబ్ పేలినట్టు పేలుతున్నాయి. దీన్ని చూసిన సినీ లవర్స్ కూడా ఇక మీమ్స్ వాళ్ళకి పండుగే అంటూ కామెంట్స్ చేస్తున్నారు. "వంగేవాళ్ళు ఉన్నంత వరకు.. మింగేవాళ్ళు కూడా ఉంటారు.. నేను అలాంటి రకం కాదు నాకు అడ్డొస్తే ఎవరినైనా మింగేస్తా " అంటూ ఆనందితో మాస్ డైలాగ్స్ చెప్పించారు. దీంతో, ఇన్నాళ్లు ఆనంది ఆల్‌మోస్ట్ అన్ని క్లాస్, క్యూట్ పాత్రలతోనే కనిపించగా శివంగి చిత్రంతో ఇప్పుడు నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో మాస్ గా కూడా కనిపించబోతుంది. ప్రస్తుతం, ఈ చిత్రం షూటింగ్ పూర్తిచేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుపుకుంటుంది. త్వరలో మన ముందుకు రాబోతోంది. ఆనంది ఈ మూవీతో హిట్ కొడుతుందో? లేదో తెలియాలంటే కొద్దీ రోజులు వెయిట్ చేయాల్సిందే.

# 'ఛావా' సెన్సేషన్..
# రెండో శనివారం భారీ జంప్!

బాలీవుడ్ టాలెంటెడ్ నటుడు విక్కీ కౌశల్ హీరోగా రష్మిక మందన్నా హీరోయిన్ గా దర్శకుడు లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన సాలిడ్ హిట్ చిత్రం "ఛావా" కోసం అందరికీ తెలిసిందే. మొగుల్ సామ్రాజ్యాన్ని వణికించిన ఛత్రపతి మహారాజ్ వారసుడు శంభాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర దుమ్ము లేపుతుంది.

ఇలా ఆల్రెడీ విక్కీ కౌశల్ కెరీర్లోనే బిగ్గెస్ట్ గ్రాసర్ గా నిలిచిన ఈ సినిమా ఇండియాలో రెండో శనివారం దాటి ఆదివారానికి వచ్చింది. మరి ఈ రెండో శనివారం ఛావా సినిమా భారీ జంప్ ని అందుకుంది అని చెప్పాలి. మొన్న శుక్రవారం వసూళ్లు 24 కోట్లకి పైగా నెట్ వసూళ్లు నమోదు అయితే ఒక్క శనివారం 20 కోట్లు అదనంగా వచ్చి మొత్తం 44 కోట్లకి పైగా నెట్ వసూళ్లు ఒక్క శనివారం రోజునే వచ్చేసాయి.

దీనితో దాదాపు 83 శాతానికి పైగా జంప్ ని ఈ చిత్రం అందుకున్నట్టుగా బాలీవుడ్ ట్రేడ్ చెబుతున్నారు. ఇక దీనితో ఇప్పుడు వరకు 293 కోట్లకి పైగా నెట్ వసూళ్లు ఒక్క ఇండియా లోనే అది కూడా కేవలం హిందీ వెర్షన్ లో మాత్రమే అందుకోవడం విశేషం. ఇక ఈ ఆదివారం కూడా భారీ వసూళ్లు రానున్నాయి. దీనితో ఈజీగా 350 కోట్ల మార్క్ దగ్గరకి ఈ సినిమా చేరనుంది. మొత్తానికి ఛావా సెన్సేషన్ ఈ రకంగా కొనసాగుతుంది.




# స్టైలిష్ లుక్‌లో ఎన్టీఆర్

*యంగ్ టైగర్ ట్రాన్స్‌ఫర్‌మేషన్ చూసి ఆయన అభిమానులు సర్ ప్రైజ్ అవుతున్నారు. రాఖీ చిత్రంలో ఎన్టీఆర్‌ని అలా చూసాక బాగా డిజ్‌పాయింట్ అయిన ఫ్యాన్స్ యమదొంగ, టెంపర్ చిత్రాల తర్వాత ఎన్టీఆర్‌ని చూసి ఫ్యాన్స్ ఎప్పటికప్పుడు సర్ ప్రైజ్ అవుతూనే ఉన్నారు. ఆర్.ఆర్.ఆర్ లో అమాయకంగా భీమ్ పాత్రలో కనిపించిన ఎన్టీఆర్, దేవర చిత్రంలో దేవర కేరెక్టర్ లో అద్దరగొట్టేసారు. ఇక ఆయన హిందీ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్న వార్ 2 లో రా ఏజెంట్ గా యుగంధర్ పాత్రలో ఎన్టీఆర్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తారనే టాక్ ఉంది. మరోపక్క ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమా పట్టాలెక్కేసింది. ప్రస్తుతం ఎన్టీఆర్ లేని సన్నివేశాలను నీల్ చిత్రీకరిస్తున్నారు. మరో వారం పది రోజుల్లో ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ లో జాయిన్ అవుతారు.*

*తాజాగా ఎన్టీఆర్ కొత్త లుక్ ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. సూపర్ స్టైలిష్‌గా ఎన్టీఆర్ కూలింగ్ గాగుల్స్ పెట్టుకుని కూల్‌గా కనిపించారు. బ్లాక్ సూట్ లో ఎన్టీఆర్ స్టైలిష్ లుక్ చూసి ఎన్టీఆర్ ఫ్యాన్స్ తెగ ఎగ్జైట్ అవుతున్నారు.*



# శివుడు వరమిస్తే అదే కోరుకుంటా : మంచు విష్ణు



*మంచు విష్ణు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా చిత్రం "కన్నప్ప". ఈ చిత్రం కోసం విష్ణు కఠినంగా కష్టపడుతున్నాడు. కాగా కన్నప్ప సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూ ఇచ్చిన విష్ణు పలు ఇంట్రెస్టింగ్ విషయాలు చెప్పారు. విష్ణు మాట్లాడుతూ.. 'నా ఎదుట శివుడి ప్రత్యక్షమై వరమిస్తానంటే.. ఎన్ని జన్మలెత్తినా మోహన్‌బాబునే నాకు తండ్రిగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటాను. నాకు ఉమ్మడి కుటుంబం అంటే ఇష్టం. నేను మా అమ్మానాన్నతో ఉండాలి. నా పిల్లలు అలాంటి కుటుంబ వాతావరణంలో పెరగాలని నాకిష్టం. మా కుటుంబంలోని కలహాలు, గొడవలకు త్వరగా ఫుల్‌స్టాప్ పడితే బాగుండనిపిస్తోంది' అని మంచు విష్ణు చెప్పడం విశేషం.*

*ఇక కన్నప్ప విషయానికి వస్తే.. ఈ సినిమాలో ప్రభాస్, అక్షయ్ కుమార్, మోహన్ లాల్ లాంటి ఎంతోమంది అగ్ర నటీనటులు కనిపించనున్న విషయం తెలిసిందే. పైగా మోహన్ బాబుతో పాటు కాజల్ అగర్వాల్, శరత్ కుమార్, మధుబాల, ముఖేష్ రిషి, కరుణాస్, యోగి బాబు, బ్రహ్మా నందం, సప్తగిరి రఘు బాబు, ఐశ్వర్య రాజేష్, దేవరాజ్, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా (విష్ణు కూతుళ్లు) ఇలా భారీ తారగణంతో ఈ మూవీ తెరకెక్కు తోంది. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఏప్రిల్ 25న విడుదల కానుంది. నటుడు మోహన్ బాబు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కన్నప్ప సినిమాను నిర్మిస్తున్నారు.*